



# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక






సంపుటి: 4 సంచిక: 51, పేజీలు - 08
బుధవారం, జూన్ 19, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఈవీఎంలు వద్దు పేపర్ బ్యాలెట్లు ముద్దు

**- ఈవీఎంలపై మాజీ సీఎం జగన్ ఆరోపణలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఈవీఎంలపై విమర్శలు వస్తున్న వేళ ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఇప్పటి వరకు జగన్ ఎప్పుడూ నేరుగా ఈవీఎంలను టార్గెట్ చేయలేదు. అనుమానాలు కూడా వ్యక్తం చేయలేదు. కానీ తొలిసారి ఆయన ఈవీఎంల గురించి సంచలన ట్వీట్ చేశారు. ఈవీఎంలపై నమ్మకం సన్నగిల్లుతున్న వేళ పేపర్ బ్యాలెట్లు ఉపయోగించడం మంచిదని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. "న్యాయం జరగడం మాత్రమే కాదు, కనిపించాలి. అలాగే ప్రజాస్వామ్యం బలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా కనిపించాలి.

6లో ▶

# ఏటీసీలుగా ఐటీఐల అప్‌గ్రేడ్

**- మల్లేపల్లి ఐటీఐలో రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

- **సమాజం చాలా వేగంగా అధునాతన టెక్నాలజీ వైపు దూసుకెళ్తోందన్న రేవంత్ రెడ్డి**
- **యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టీకరణ**
- **మారిన పరిస్థితులకు అనుగుణంగా ఏటీసీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తన సొంత ఇల్లు కట్టడానికి సివిల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ కంటే మేస్త్రి ఎక్కువ డబ్బులు అడిగాడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కంటే మేస్త్రీ ఎక్కువ డబ్బులు అడగడమేంటో తనకు అర్థంకాలేదన్నారు. సర్టిఫికెట్లు జీవన ప్రమాణాలను పెంచడం లేదని తనకు అప్పుడే అర్థమైందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగ, ఉపాధి అంశాలే కీలకంగా మారాయని సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండాలనే లక్ష్యంతోనే ఐటీఐలను ప్రక్షాళన చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. అందుకే, ఐటీఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలనే నిర్ణయించామని సీఎం వెల్లడించారు. మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం (జూన్ 18) శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారని, వారి విలువైన కాలాన్ని వృథా చేయకూడదనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. ఏటా ఎంతో మంది ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇక్కడే అలాంటి ఉపాధి అవకాశాలు కల్పించి, ఎవరూ విదేశాలకు వెళ్లకుండా చేస్తామని ఆయన అన్నారు. 'నా ఇల్లు కడుతున్నపుడు సైట్ సూపర్ వైజర్ కోసం ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, సివిల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు నెలకు రూ.15 వేలు, రూ. 20 వేలకు మాకు ఇవ్వండి. మేం చేస్తాం అన్నారు. అదే ఇళ్లు కట్టడంలో అనుభవం ఉన్న మేస్త్రి నెలకు రూ. 60,000 అడిగాడు'

6లో ▶

## మోదీ సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్రంలో బీజేపీ నేతృత్వంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి సంకీర్ణ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం దేశంలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఎన్డీఏ కూటమిలోని నేతలు కొందరు కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారని రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా ఓ నేషనల్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన రాహుల్ గాంధీ నరేంద్ర మోదీ సర్కార్‌పై ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కూటమిలో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి నేతలు కొందరు తమకు టచ్‌లోనే ఉన్నారని చెప్పిన రాహుల్ గాంధీ.. అయితే వాటికి సంబంధించి మరిన్ని వివరాలు మాత్రం చెప్పలేదు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి భవిష్యత్

6లో ▶

# జనసేనానికి అమరావతిలో నీరాజనం

- **పవన్ పై రాజధాని రైతుల పూలవర్షం**
- **పవన్ కళ్యాణ్ కు ఎదురెళ్లి చంద్రబాబు సాదర స్వాగతం**
- **పవన్ ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు**
- **చంద్రబాబుతో భేటీ అయిన పవన్ కళ్యాణ్**





**అమరావతి (ప్రశ్న న్యూస్)** జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం విజయవాడలో పర్యటించిన విషయం తెలిసిందే. నేడు డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టనున్న పవన్ కళ్యాణ్ ఈ క్రమంలో మంగళవారం తన క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించడంతోపాటు, సచివాలయంలోని తన పేషీని పరిశీలించడానికి అమరావతి వచ్చారు. ఈ సందర్భంగా రాజధానిలో అడుగుపెట్టిన పవన్ కళ్యాణ్ కు రాజధాని రైతులు ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ పై పూల వర్షం కురిపించారు. పెద్ద గజమాలతో జనసేనాని పవన్ కళ్యాణ్ ను సత్కరించారు. వెంకటపాలెం నుండి మందడం గ్రామం వరకు రోడ్డుపై పూలు చల్లుతూ జనసేనాని పవన్ కళ్యాణ్ పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. నేడు పవన్ కళ్యాణ్ గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ త్రాగునీటి సరఫరా, పంచాయతీరాజ్, పర్యావరణ, అడవులు, శాస్త్ర సాంకేత్రిక మంత్రిత్వ శాఖల మంత్రిగా బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ క్రమంలో సచివాలయానికి వెళ్ళిన పవన్ కళ్యాణ్ కు ఏపీ సీఎం చంద్రబాబు సాదర స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ సచివాలయ సందర్శన నేపథ్యంలో సీఎం చంద్రబాబు పవన్ కళ్యాణ్ కు ఎదురెళ్లి మరి స్వాగతం పలకడం విశేషం. పవన్ ను ఆత్మీయ ఆలింగనం చేసుకున్న చంద్రబాబు ఈ మేరకు శుభాకాంక్షలు

6లో ▶

## ఏపీలో పలు పథకాల పేర్లు మార్చిన ప్రభుత్వం

**- వైఎస్సార్, జగన్ పేర్లు మాయం**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వాలు మారిన సమయంలో పాత సర్కార్ ప్రవేశపెట్టి అమలు చేసిన పథకాల పేర్లు మార్చడం చూస్తూనే ఉన్నాం. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పలు పథకాల పేర్లు మార్చింది. గత వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల పేర్లు మార్చుతూ నిర్ణయం తీసుకుంది. పథకాల పేర్ల మార్పుపై మంగళవారం సాయంత్రం ఉత్తర్వులు సైతం జారీ అయ్యాయి. వసతి దీవెన, జగనన్న విద్యాదీవెన పథకాల పేర్లను 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్' గా మార్పు, ఎస్సీలకు అమలవుతున్న జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం పేరును అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధిగా మార్పు,

6లో ▶

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

**- దాచిపెట్టిన కీలక హార్డ్ డిస్కులు స్వాధీనం**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు మాజీ అధికారులను పోలీసులు అరెస్ట్ చేసిన విచారించగా ప్రధాన నిందితునిగా భావిస్తున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావును ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన చాలా వరకు ఆధారాలను ధ్వంసం చేసినట్టు గుర్తించిన సిట్ అధికారులు కీలకమైన హార్డ్ డిస్కులను స్వాధీనం చేసుకున్నారు. ఈ వ్యవహారంలో ఎస్ఐబీకి టెక్నాలజీని అందించిన ఇన్నోవేషన్ ల్యాబ్‌లో పలు హార్డ్ డిస్క్‌లు అధికారులు సీజ్ చేశారు. 3 సర్వర్లు, 5 మినీ డివైసెస్‌తో పాటు హార్డ్ డిస్క్‌లను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్నోవేషన్

6లో ▶

## ఆసుపత్రిలో గూడుపుఠాని

**- 8 వేల చెక్కును 28 లక్షలుగా మార్చిన వైనం**



**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో కుంభకోణాల సీజన్ నడుస్తోంది. ఒకటి వెనుక ఒకటి పెద్ద పెద్ద కుంభకోణాలు వెలుగుచూస్తున్నాయి. అందులో కొందరు రాజకీయ నాయకులు ఉంటే మరికొందరు ప్రభుత్వ అధికారులు కూడా ఉండటం శోచనీయం. ఇంతకుముందు ప్రభుత్వ అధికారులంటే కేవలం లంచాలు తీసుకుంటారన్న అపవాదు ఉండేది. కానీ ఇప్పుడు అటు జనాల నుంచి దొరికినకాడికి దోచుకోవటమే కాకుండా లొసుగులతో భారీ కుంభకోణాలకు తెరతీస్తున్నారు. ఈ క్రమంలోనే జగిత్యాల జిల్లా ఆస్పత్రిలో జరిగిన ఓ భారీ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. ఓ అవినీతి అధికారి సింపుల్ చిట్కాతో భారీ స్కాం చేశాడు. కోటి రూపాయలకుపైగా నిధులను స్వాహా చేసినట్టు తేలింది. ఉద్యోగుల ఖాతాలో వేయాల్సిన డీఏ, ఏరియర్స్ చెక్కులను ఫోర్జరీ చేసి తన వ్యక్తిగత ఖాతాలోకి బదిలీ చేసుకున్నాడు. ఈ ఘటనలో ఆ ఉద్యోగితో పాటు అధికారి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే వీళ్లు చేస్తున్న గూడుపుఠాని ఎలా బయటపడిందంటే 8 వేల రూపాయల చెక్కును 28 లక్షలుగా మార్చేసి నిధులను డ్రా చేశారు. దీంతో బదిలీపై వెళ్లిన ఉద్యోగుల ఖాతాలో డబ్బులు పడలేదు. దీంతో ఏమైందా అని ఆరా తీయగా ఫోర్జరీ వ్యవహారం

6లో ▶

# తప్పుల్ని సమర్థించుకునే ప్రయత్నంలో కేసీఆర్

- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఎదుట హాజరైన కోదండరాం
- ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం అధికారాలను ఉపయోగించాలని సూచన
- అభివృద్ధి అంటే ఒకరిద్దరికి లాభం చేయడం కాదని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కేసీఆర్ చేసిన తప్పులను సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం ఆరోపించారు. భద్రాద్రి, యాదాద్రి పవర్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంపై జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఎదుట ఆయన హాజరయ్యారు. హైదరాబాద్ లోని బీఆర్కే భవన్‌లోని కమిషన్ కార్యాలయానికి కోదండరాంతో పాటు విద్యుత్ శాఖ అధికారి రఘు వచ్చారు. వారిద్దరి నుంచి కమిషన్ వివరాలు అడిగి

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

**- 17వ విడత నిధుల విడుదల చేసిన నరేంద్ర మోదీ**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన 17వ విడత నిధులు విడుదల చేసింది. జూన్ 18న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిధులు విడుదల చేశారు. మొత్తం 9.26కోట్ల మంది రైతులకు దాదాపు రూ. 20 వేల కోట్ల రూపాయలు జమ చేశారు. రైతులకు ఆర్థిక సహాయం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద సంవత్సరానికి రూ.6 వేల ను రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారు. నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు ఇస్తారు. ఇప్పటి వరకు 16 విడతలుగా అన్నదాతల ఖాతాల్లో రూ.32 వేలు జమ చేశారు. పీఎం కిసాన్ యోజన పథకం నుంచి లబ్ధి పొందాలంటే.. రైతులు తప్పనిసరిగా ఇ కేవైసీ చేసుకోవాలి. ఇ కేవైసీ చేసుకుంటేనే రైతులకు డబ్బులు వస్తాయి. ఇప్పటికీ ఇ కేవీసీ చేసుకోకుంటే చేసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ వెబ్ సైట్ కు వెళ్లాలి. ఇ కేవైసీపై క్లిక్

6లో ▶

# హైదరాబాద్‌లో నీట్ రగడ

**- పేపర్ లీకేజీ పై భగ్గుమన్న విద్యార్థి సంఘాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** నీట్ ప్రశ్నపత్రం లీకేజ్‌ను నిరసిస్తూ, పరీక్షను పూర్తిగా రద్దు చేసి తిరిగి నిర్వహించాలని, లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ యేతర పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు మంగళవారం హైదరాబాద్ సహా జిల్లాల్లో నిరసనలు నిర్వహించాయి. హైదరాబాద్‌లో ఎన్ఎస్‌యూఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ విద్యార్థి, యువజన సంఘాలు నారాయణగూడ నుంచి లిబర్టీ వరకు ర్యాలీలు నిర్వహించాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. విద్యార్థి సంఘాల ర్యాలీలతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ అయింది. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీపై ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని, ఎన్‌టీఏ చైర్మన్‌ను విచారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీని నిరసిస్తూ బీఆరెస్ విద్యార్థి విభాగం బీఆరెస్వీ రాజ్‌భవన్‌ను ముట్టడించింది. నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని బీఆరెస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆరెస్వీ నాయకులను పోలీసులు అడ్డుకుని, అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. వెంటనే నీట్ పరీక్షను రద్దు చేయాలని, దీనిపై వెంటనే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ స్పందించకపోతే రాబోయే రోజుల్లో బీఆరెస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని తెలిపారు. నీట్ పరీక్ష అక్రమాలలో సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందని

6లో ▶

## గౌడ హాస్టల్ భవనానికి రూ.1లక్ష విరాళం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** గౌడ హాస్టల్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భావన నిర్మాణం కోసం శేరిలింగంపల్లికి చెందిన గౌడ ప్రముఖులు పి.వీర్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష విరాళాన్ని అందించారు. అందుకు సంబంధించిన చెక్కును శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, గౌడ హాస్టల్ ఉపాధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, సంయుక్త కార్యదర్శి అశోక్ గౌడ్ లతో కలిసి హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తి గౌడ్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ హాస్టల్ అభ్యున్నతి కోసం కృషి చేసే వారికి యావత్ గౌడ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. యువత భవిష్యత్తుకు హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకు దాతల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ హాస్టల్ ప్రముఖులు ప్రతాప్ లింగం గౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, శైలజా గౌడ్, ఆయిలి వెంకన్న గౌడ్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని మున్సిపాలిటీని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తా

### మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమాదేవి



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని మున్సిపల్ మీటింగ్ కు వచ్చేస్తున్నా ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకి స్వాగతం పలుకుతూ మంథని మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమా మాట్లాడుతూ మంథని మున్సిపల్ బాధ్యతను నా బుజస్కంధాలపైన పెట్టి నాకు బరువు బాధ్యతలను అప్పజెప్పినా మంథని మున్సిపల్ ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు కలిగించినందుకు నేను వారికి రుణపడి ఉంటానని. మంథని మున్సిపాలిటీని సుందర వందనంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యముతో నేను ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తున్నాను కానీ ఎన్నో సమస్యలతో ఉన్న మంథనినీ రాబోయే వర్షాకాలం సీజన్లో వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ అందుబాటులో ఉంచాలని మా మున్సిపల్ సిబ్బందికి తెలియజేశాను ఎక్కడ ఏ సమస్య ఉన్నా నాకు తెలియజేయండి మీ ముందుండి పనిచేసే బాధ్యతను నాకు తెలియజేస్తే నేను పని చేస్తానని మంథని మున్సిపల్ ప్రజలకు తెలియజేస్తున్నాను మంథని మున్సిపాలిటీని అన్ని రంగాలలో శ్రీధర్ బాబు సహకారంతో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం పేద ప్రజలకు సేవ చేసే భాగ్యం నాకు దొరికినందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను ఈ కార్యక్రమంలో నా తోటి మున్సిపల్ కౌన్సిలర్లు నాకు సహకరిస్తూ నాతోపాటు ప్రతి వార్డుకు వస్తు సమస్యను పరిష్కారం చేయడంలో ముందడుగు వేస్తూ నాకు సహకరిస్తున్న మా యొక్క కౌన్సిలర్లందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

## ఘనంగా రేణుక మాతా అభిషేకం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు అందరి పై ఉండాలని పాల్వంచ లక్ష్మి శేఖర్ గౌడ్ దంపతులు కోరుకున్నారు . అమ్మను నమ్ముకుని చేసిన పనులు సత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 25 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ లక్ష్మి శేఖర్ గౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు .ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్,అశోక్ గౌడ్ ,పాపగౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్, సంజీవ్ రావు ,యాదగౌడ్, కిట్టు గౌడ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

### తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రాజు

### విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందజేత



**ఓజిలి( ప్రశ్న న్యూస్ )** చదువుతోనే మంచి భవిష్యత్తు సాధ్యమనిప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో చదవి, ఉన్నత స్థాయికి ఎదగాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రాజు తెలిపారు. మంగళవారం ఆరిమేనుపాడు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈశ్వర్ రాజు పుస్తకాలు ,నోట్ బుక్కులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల్లో ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నారని చెప్పారు. నేటి సమాజంలో అన్ని రంగాల్లో ఉన్నత స్థానాల్లో నిలిచిన ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలల్లో విధ్యనభ్యసించిన వారేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగా పురోభివృద్ధికి పెద్దపేట వేస్తున్నదని ఆయన తెలిపారు. పేద విద్యార్థులకు మెరుగైన వసతులతో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సారధ్యంలో వసతులు, సదుపాయాలతో పాటు బోధనలో విప్లవాత్మక మార్పులకు చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎందరో ఉన్నత శిఖరాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,తేదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన మూడు గొర్రెల విలువ 5000 రూపాయలేనా?





**మంథని (ప్రశ్న న్యూస్)**మంథని మున్సిపాలిటీ పరిధిలోని బొక్కల వాగులో విద్యుత్ షాక్ గురై మూడు గొర్రెలు చనిపోయినాయి ఈ బొక్కల వాగులో ఫిల్టర్ బెడ్ కట్టి బోర్ వేసిన ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వల్ల పర్మిషన్ లేకుండా కరెంటు ఏఈ వాళ్లకు తెలియకుండా దొంగ కరెంటు వేసినప్పటికీ మరి కరెంటు వాళ్ళు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదు. ధనుంజయ రైస్ మిల్లును లీజుకి తీసుకొని నడుపుతున్న ఓల్లాల సత్యనారాయణ గొర్రెలు చనిపోయిన యజమానికి 5000 ఇస్తానని అది బోరు నాది కాదని కోపంగా మాట్లాడుతూ కరెంటు వాళ్లకు ఏఈ కూడా తెలియకుండా ఇలా జరగడం బాధాకరం ఇక మనిషి చనిపోయిన ఇదే పరిస్థితి అని ప్రజలు వాపోతున్నారు ఇలాంటి సంఘటనలు మంథనిలో జరిగినప్పటికీ పట్టించుకునే అధికారులే కరువైపోయినారు ఇకనుండి అన్న ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

చిన్నారి పై హత్యచారం చేసిన దుండగున్ని కఠినంగా శిక్షించాలి

### తాజా మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ ప్రతిమ



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఆరెండ్ల బాలికను కిడ్నప్ చేసి తీసుకెళ్లి హత్యచారం చేసిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని రామగిరి మండలం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ పీవీరావు డిమాండ్ చేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంకు చెందిన ఎలకరి మహేష్, సారక్క అనే దంపతులకు పుట్టిన కూతురు సహస్ర(6సంవత్సరాల చిన్నారి)ని కాట్నపల్లి రైస్ మిల్లు లో పని చేస్తున్న బలరాం అనే వ్యక్తి కిడ్నప్ చేసి చెట్ల పొదలోకి తీసుకెళ్లి హత్య చేశాడు. ఇలాంటి క్రూర మానవ మృగాని వెంటనే పోలీస్ లు అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని అన్నారు. హత్య కు గురి అయినా చిన్నారి కుటుంబంను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబం పూర్తి బాధ్యత రైస్ మిల్లు ఓనర్ తీసుకొని ఆ కుటుంబంను ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందితునికి శిక్ష వేయించాలని ఆమె డిమాండ్ చేశారు.

## సామాన్యులకు అందుబాటులో కార్పొరేట్ వైద్యం

### - సూపర్డెంట్ ప్రతిమారాజ్





**నిజామాబాద్(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జి జి హెచ్ సూపర్ స్పెషాలిటి స్థాయిలో ఇటీవల న్యూరో (నరాల) సేవలు ఇప్పుడు యూరోలాజి ( మూత్రపిండ సంబందిత) చికిత్సలునిజామాబాద్ జిల్లా లో జిజిహెచ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో సూపర్డెంట్ డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ ఈ ఆస్పత్రిలో ఇటీవల న్యూరో సర్జరీ సేవలు ప్రారంభించామని ఇప్పుడు సూపర్ స్పెషాలిటీ సేవల లో బాగంగా యూరోలాజి సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇటీవల జరిపిన నియామకాలలో జిజిహెచ్ కి యూరోలాజి విభాగానికి చెందిన డా. శబరినాథ్ రావడం ఇలాంటి శస్త్ర చికిత్స లను చేయడం చాల సంతోషకరం అని తెలిపారు. జిజిహెచ్ లో ఈ వారంలో షైక్ జాని, రవి అనే ఇద్దరికీ మూత్రాశయం లో ఉన్న రాళ్ల ను శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగింది. ఈ శస్త్ర చికిత్సలను, డా. శబరినాథ్ యురోలోజి శస్త్ర చికిత్స నిపుణుల ఆధ్వర్యంలో జరిపించడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా మూత్రపిండాలకు మిగతా చికిత్స లను కుడా అన్ని సమకూర్చుకొని త్వరలో చేస్తామని తెలిపారు. నిజామాబాదు వాస్తవ్యులు ఎవరైనా మూత్రాశయం లో రాళ్ల తో ఇబ్బంది పడుతున్నట్లయితే జిజి హెచ్ లో సంప్రదిచాగలరని సూచించారు. ఈ శస్త్ర చికిత్స చేయించుకున్న ఇద్దరు పేషెంట్లు ఆసుపత్రికి వచ్చి ఇక్కడ సేవలు బాగున్నాయని ఈ శస్త్ర చికిత్సలకు ప్రైవేటు ఆసుపత్రి లో సుమారు 1 లక్ష రూపాయల ఖర్చు తో కూడుకున్న వైద్యాన్ని మాకు ఇక్కడ ఉచితంగా నిర్వహించిన సూపర్డెంట్ ప్రతిమ రాజ్ కు ఇతర వైద్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు అని ఆ పేషెంట్లు చాలా హర్షం వ్యక్తం చేశారు ఆ దేవుడి రూపంలో వచ్చిన డాక్టర్ ప్రతిమారాజ్ కు తోటి ఈ కార్యక్రమంలో డాక్టర్ లందరికీ పాదాభివందనాలని తెలియజేశారు

## మండుతున్న కూరల ధరలు



**హైదరాబాద్ :** ఏమే.. ఓ రెండు వందలు ఇవ్వు మార్కెట్ కు వెళ్లివస్తా.. ఇంకో వంద ఎక్కువ ఇవ్వు ఏమైనా ఫ్రూట్స్ తీసుకొని వస్తాను అంటే భార్య పప్పు డబ్బాలో దాచిన డబ్బులు ఇచ్చేది. ఓ వారం మొత్తం సరిపడా కూరగాయలు వచ్చేవి. రెండు మూడు వందల్లో వారం సరిపడ కూరగాయలు వస్తే.. ఇప్పుడు రెండు రోజులకు కూడా సరిపడా కూరగాయలు వచ్చేలా లేవు. ఐదు వందలు తీసుకొని మార్కెట్ కు వెళ్తే వామ్మో ఇప్పుడే వచ్చామే అప్పుడే పర్స్ ఖాళీ అయిందా? ఇంటికి వెళ్తే నా పెళ్లం ఈ డబ్బులు నేనే ఏదో చేశాను అనుకుంటది అని భయపడే పరిస్థితి తెచ్చాయి కూరగాయలు.కాస్త చదవడానికి మీకు ఎలా అనిపించినా.. నిజంగా ఇదే కదా ప్రస్తుతం కూరగాయల వల్ల మీ పరిస్థితి. రూ. 500 తీసుకొని వెళ్తే ఐదు కూరగాయలు కూడా రావడం లేదు. టమాట రూ. 100 మిర్చి రూ. 100 ఇంకే రూ. 200 ఇక్కడే అయిపాయే. మరి మిగిలిన కూరగాయలు తీసుకొనేది ఎలా అని ముక్కున వేలు వేసుకొని వచ్చేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సరైన వర్షాలు పడటం లేదు. ఇప్పటి కీ ఎండలు మండుతున్నాయి. దీనితో కూరగాయల సాగు పైనా ప్రభావం చాలా పడింది. దీంతో కూరగాయలు మార్కెట్ లోకి తక్కువ వస్తున్నాయి.చాలా చోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోయాయి గణనీయంగా కూరగాయల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ లో అన్ని రకాల కూరగాయాల ధరలు నలభై శాతం పెరిగాయి.. పచ్చి మిర్చి కిలోకి వంద, చిక్కుడు కిలో కి నూట ఇరవై, క్యారెట్ వంద, కాకరకాయ తొంభై , కాలిఫ్లవర్ ఎనభై, అకుకూరలు కిలోకి డెబ్బై గా ఉంటే మార్కెట్ రూ. 500 లతో అవుతుంది అంటారా?? గతంలో మూడు వందల రూపాయల కూరగాయలు కొనుగోలు చెస్తే వారం రొజులకి సరిపడేది కదా. కానీ.. ఇప్పుడు కనీసం రెండు రోజులకి కూడ సరిపోవడం లేదు కదా..ఈధరలు మరింత పెరిగే అవకాశం వుందంటున్నారు వ్యాపారస్థులు. కొత్త పంట చేతికి వస్తే సామాన్యుడి జేబు నిండుగా ఉంటూనే కూరగాయల సంచి కూడా నిండుగా ఉంటుంది. లేదా జేబు ఖాళీనే, సంచి ఖాళీనే. మొత్తం మీద ఇప్పటికే ఎండ తీవ్రత ఉంది. దీంతో కొత్త పంట సాగు చేయడం కష్టమే. వర్షాలు కొట్టకపోతే కూరగాయల ధరలు మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. సో కాస్త గుండె పదిలం చేసుకోండి.

## 2026 నాటికి మళ్లీ అమ్మ పాలన

### రంగంలోకి దిగుతున్న చిన్నమ్మ

**చెన్నై :** ప్రస్తుతం శశికళ అన్నాడీఎంకేలో లేకపోయినా.. ఆ పార్టీని రక్షించేది తాను మాత్రమే అంటున్నారు. డీఎంకే కోరల నుంచి తమిళనాడు ప్రజలను కాపాడాలంటే.. అన్నాడీఎంకే రావాల్సిన పరిస్థితి ఉందంటున్నారు శశికళ. అసలు రాజకీయాలే వద్దనుకున్న శశికళ, అసలు శశికళే వద్దనుకున్న అన్నాడీఎంకే వర్గాల మనసు మారిందా..? మూడు ముక్కలైన రెండాకుల పార్టీ మళ్ళీ ఒక్కటవుతుందా..? శశికళ అందుకు సిద్ధంగా ఉన్నారా? అంటే అవుననే వాదన బలంగా వినిపిస్తోంది. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అన్నాడీఎంకే తో పాటు.. బీజేపీ కూడా తుడిచి పెట్టుకుపోయింది. దీంతో డీఎంకేకి పోటీ లేని పరిస్థితి కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో దివంగత సీఎం జయలలిత సహచరిణి శశికళ మళ్లీ పొలిటికల్ సీన్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. తమిళనాడుకు నేనున్నానంటున్నారు. తన పని అయిపోలేదని.. ఇంకా పోరాడే సత్తా ఉందని చెబుతున్నారు శశికళ. 2026లో తమిళనాడులో అమ్మ పాలనను తీసుకొస్తానంటున్నారు. త్వరలోనే ప్రజల్లోకి వచ్చి పర్యటిస్తానని వారికి భరోసా కల్పిస్తామని అన్నారు. జయలలిత మరణం తర్వాత శశికళ సారథ్యంలో ఎడపాడి పలనీ స్వామి సిఎం అయ్యారు.. శశికళ జైలుకి వెళ్లాక సీన్ మారింది. పలనీ ప్లేట్ మార్చారు. శశికళను పార్టీ చీఫ్ పదవి నుంచి, పార్టీ నుంచి తొలగించారు. ఆ తర్వాత పరిణామాల్లో మాజీ సీఎంలు ఓ పన్నీర్ సెల్వం, పలనీ స్వామి రెండుగా విడిపోయారు. శశికళ మేనల్లుడు టీటీవీ దినకరన్ అమ్మా మక్కల్ మున్నేట్ర కళగం ని స్థాపించారు. అంటే అన్నాడీఎంకే ఓటు బ్యాంకు మూడుగా చీలిపోయింది. కొందరు అన్నాడీఎంకే మాజీ ఎంపీలు బీజేపీ గూటికి కారడంతో లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి డ్యామేజ్ మరింత పెరిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధికారంలోకి రాగా.. అన్నాడిఎంకే 64 స్థానాలకు పరిమితం అయ్యింది. తాజా లోకసభ ఎన్నికల్లో తమిళనాడు, పుదుచ్చేరిలోని 40 కి 40 స్థానాల్లో డీఎంకే కూటమి విజయం సాధించింది. డీఎంకే పట్ల వ్యతిరేకత ఉన్నా అన్నాడిఎంకె ఓటు బ్యాంకు మూడుగా చీలడంతో డీఎంకే కూటమికి కలిసొచ్చింది. అందుకే అన్నాడీఎంకే మళ్ళీ అధికారంలోకి రావాలంటే మూడు ముక్కలైన పార్టీ అంతా ఏకతాటిపైకి రాక తప్పదు అంటోంది చిన్నమ్మ. అన్నాడిఎంకెలో కూడా కీలక నేతలు అందుకు సమ్మతిస్తున్నట్లు సంకేతాలు ఇస్తున్నారు. ఏపీఎస్, ఓపిఎస్ కూడా ఇందుకు సిద్ధం కావాలని, లేదంటే డీఎంకేని కొట్టడం సాధ్యం కాదన్న వాదన బలంగా వినిపిస్తోంది. అయితే అన్నాడీఎంకేపై శశికళ నీడకూడా పడకూడదని కోరుకునే సీనియర్ నేతలు అన్నాడీఎంకేలో చాలా మందే ఉన్నారు. అన్నాడీఎంకే శశికళ చేతికి వెళితే ఇక తమ రాజకీయ భవితవ్యం ముగిసిపోయినట్లేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో అన్నాడీఎంకేను తన ఆధీనంలోకి తీసుకోవడం శశికళకు అంత ఈజీ పనికాదు. అటు నటుడు విజయ్ కూడా తమిళగ వెట్రి కళగం స్థాపించి 2026 ఎన్నికల టార్గెట్ గా ప్రజల్లోకి వస్తున్నారు.. ఈ నేపథ్యంలో శశికళ అడుగులు ముందుకు వేస్తున్నారు.. శశికళ ప్రయత్నాలు ఏమేరకు సఫలం అవుతాయో చూడాల్సివుంది.

## భార్య పై భర్త పైశాచిక దాడి

**పల్నాడు జిల్లా.** దాచేపల్లి గ్రామం జగనన్న కాలని లో నివాసముంటున్న షేక్. షమీమున్నీ వికలాంగురాలు నడికుడికి చెందిన సైదా అనే అతన్ని వివాహం చేసుకుంది

వీరికి ముగ్గురు ఆడపిల్లలు ఈమె భర్త రోజూ తప్ప త్రాగి పిల్లలను భార్యను చిత్రహింసలకు గురి చేసి కొట్టడం వారి దగ్గర ఉన్న బంగారం వెండి వస్తువులు బలవంతంగా కొట్టి తీసుకపోయి అమ్ముకొని పూటుగా మద్యం సేవిస్తూ ఉండేవాడు.

ఐతే గత నాలుగు సంవత్సరాలుగా భార్య పిల్లలను విడిచిపెట్టి వెళ్లి నిన్న తిరిగి వచ్చి ఆదివారం అర్ధరాత్రి ఎవరు లేని సమయంలో ఇంటికి వచ్చి విచక్షణ రహితంగా క్రింద పడేసి తల పగులగొట్టి పారిపోవడం జరిగింది. ఇట్టి విషయం జరగగానే వందకు కాల్ చెయ్యడం జరిగింది. షి టీమ్ కు కాల్ చెయ్యడం జరిగింది.

అర్ధ రాత్రి గురజాల హాస్పిటలకు వెళ్లి చికిత్స చేయించుకొని వచ్చాము. కానీ ఇంతవరకు పోలీసులు నిందితుడిని అరెస్టు చెయ్యలేదు అని నాకు అతని వల్ల ప్రాణ హాని ఉంది కావున నా యందు దయ ఉంచి పోలీసులు వెంటనే అరెస్టు చేసి నాకుసత్వరమే న్యాయం చేయాలని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది

# పల్లాకు ఘనస్వాగతం

**విశాఖపట్నం** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు నియమితులై మొట్టమొదటిసారిగా విశాఖ వస్తున్న సందర్భంగా ఎయిర్పోర్టులో టిడిపి, జనసేన బిజెపి నాయకులు కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొనే ఘన స్వాగ తం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడుగా నియమించిన ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలి పారు.నా పై ఉంచిన నమ్మకాన్ని కాపాడు కుంటానని,అగనంపూడి టోల్ గేట్ మూసివేతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ రోజు నుంచే స్టీల్ ప్లాంట్ ను కాపాడే బాధ్యత పూర్తిగా తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీ ఇచ్చిన గాజువాక ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.

## సెల్ఫీ తీసుకుంటూ నీళ్లలో
# జారీ పడిన కూతురు..
### - కూతురును కాపాడడానికి దూకి తండ్రి మృతి



**కరీంనగర్** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన విజయ్ కుమార్(47) నిన్న సెలవు దినం కావడంతో గుడికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఎల్ఎండీ రిజర్వాయర్ దగ్గరికి వెళ్లారు.. అక్కడ కూతురూ సాయినిత్య సెల్ఫీ దిగే క్రమంలో జారీ నీటిలో పడింది. కూతురు మునిగిపోవడం చూసి తండ్రి విజయ్, 10వ తరగతి చదివే కొడుకు విక్రాంత్ ఇద్దరు దూకారు.. ముగ్గురు మునిగిపోవడం చూసి తల్లి అరవడంతో అక్కడే ఉన్న మత్స్యకారుడు శంకర్ సాహసోపేతంగా నీటిలో దూకి కూతురును, కుమారుడిని కాపాడాడు. సంతోషంగా గడుపుతూ తమ కళ్ల ముందే తండ్రి చనిపోవడంతో పిల్లలు డాడీ వస్తాడు, డాడీకి ఎం కాలేదంటూ ఎడవడంతో అందరూ కన్నీటి పర్యంతమయ్యారు.

# పవన్ కళ్యాణ్‌కు వై ప్లస్ సెక్యూరిటీ

**అమరావతి** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణకు ప్రభుత్వం భద్రత పెంచింది. ఆయనకు వై ప్లస్ సెక్యూరిటీతో పాటు ఎస్కార్ట్, బుల్లెట్ ప్రూఫ్ కారును కేటాయించింది. మంగళవారం నాడు అయన మొదటిసారి సచివాలయానికి వెళ్లారు.

# అధికారులపై కుడా చర్యలు తీసుకోవాలి

**అమరావతి** నిబంధనలను తుంగలో తొక్కి జగన్ మాయా మహల్ నిర్మాణానికి అనుమతి ఇచ్చిన అధికారులను విచారించాలి. కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని బహుజన ఐకాస అధ్యక్షుడు పోతుల బాలకోటయ్య అన్నరు. మాయా మహల్ రెడ్డి నుంచి ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయాలి. ఆయన కోసం, ఆయన భార్య కోసం , పిల్లల కోసం సముద్ర వీక్షణం గా ప్రజల సొమ్ముతో నిర్మించిన మాయా మహల్ బాగోతాన్ని విశాఖ పట్నం ప్రజలకు చూపించాలి. తప్పు చేసిన అధికారులపై వేగ వంతం మైన చర్యలు తీసుకోవాలి. రుషికొండ మాయకు మద్దతు పలికే వైకాపా సోషల్ మీడియా హైనాలపై కూడా కేసులు పెట్టాలి. వట్టి మాటలు కట్టి పెట్టి, గట్టి చర్యలు తీసుకోవాలని అయన అన్నారు

# ఛత్రినాకలో దారుణం
### - ప్రియురాలిపై కత్తి పీటతో దాడి చేసిన ప్రియుడు

**హైదరాబాద్** ఇది వరకే వివాహం జరిగి విడాకులైన మహిళతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్న ప్రియుడే అనుమానంతో ప్రియురాలిపై కత్తితో విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డ ఘటన ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపుతుంది. వివరాలలోకి వెళితే....పాతబస్తీ ఛత్రినాక కు చెందిన శ్రావ్య (32) కు ఇది వరకే ఓ వ్యక్తి తో 2019 లో వివాహం జరిగింది. వారి మధ్య విబేధాలు తారా స్థాయికి చేరుకోవడంతో విడాకులు సైతం తీసుకున్నట్లు సమాచారం. గౌలిపుర కు చెందిన మణికంఠ, శ్రావ్య లు చిన్ననాటి స్నేహితులు. మొదటి భర్తతో విడాకుల అనంతరం శ్రావ్యతో మణికంఠ ప్రేమ వ్యవహారం నడుపుతున్నాడు. ఆమె కొన్ని రోజులుగా మణికంఠ తో దూరం గా ఉంటుండడంతో ప్రియురాలు మరొకరితో ను ప్రేమ వ్యవహారం నడుపుతుందన్న అనుమానంతో మంగళ వారం ఉదయం శ్రావ్య ఇంటికి వెళ్ళాడు. ఆమె ఒంటరిగా ఉన్న విషయాన్ని గమనించి మణికంఠ ఇంట్లోకి వెళ్ళాడు. ఆమెతో గొడవకు దిగాడు. వారి మధ్య మాటా మాటా పెరగడంతో ఇంట్లోని కత్తి పీటతో గొంతు కోయడంతో పాటు ముఖం పై దాడి చేశాడు. అరుపులు విని కిటికీ అద్దాలు పగులకొట్టి చూడగా ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. తీవ్ర గాయాల పాలైన శ్రావ్య ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# కష్టాలు వింటూ...
# కన్నీళ్లు తుడుస్తూ...!
### మీ వెంట నేనున్నాంటూ "ప్రజాదర్బార్" లో లోకేష్ భరోసా



**మంగళగిరి** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు స్వాంతన కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనోధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డునే బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకుని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా పెద్దసంఖ్యలో ప్రజలు లోకేష్ ను కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం?.
### - ఏలూరులో కానరాని పారిశుధ్యం
### - డంపింగ్ యాడ్‌లను తలపిస్తున్న పలు ప్రాంతాలు

నాగేంద్ర కాలనీ, చెంచు కాలనీ, లంబాడి పేట వెళ్లే ప్రధాన రహదారి పక్కనే డంపింగ్ యార్డ్ ల చెత్త పేరుకు పోయింది. ఆ చుట్టుపక్కల నివసించే ప్రజలు ఈ చెత్త వల్ల ఎన్ని రోగాలు వస్తాయో అని భయపడుతూ జీవిస్తున్నామని తెలియజేస్తున్నారు. మురికి కాలంలోనే కాకుండా , కృష్ణ కాలువలో కూడా చెత్త పేరుకుపోవడంతో దోమలు విపరీతంగా పెరిగిపోవడం, అందులోనే మురికి నీరు కూడా కలిసిపోవడంతో దుర్వాసన వస్తుందని ప్రజలు గగోలు పెడుతున్నారు.అలాగే తూర్పు వీధి గంగానమ్మ గుడి ప్రాంతాల్లో కూడా చెత్త విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు ఏ రోగాలు వస్తాయో, ఏ వైరస్ లు వస్తాయో అని భయపడుతూ జీవిస్తున్నామని. ఏలూరు వన్ టౌన్ ప్రాంతనికే ముఖ్యమైనది మెయిన్ బజార్ బిర్లాభం సెంటర్ అక్కడ గత కొన్ని నెలలుగా కాలువపై ఉన్న రాళ్లను తొలగించారు కానీ ఇప్పటికీ ఆ పని పూర్తి చేయకుండా అలాగే వదిలేయడంతో ఏలూరు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలు వారికి కావలసిన నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయడానికి ప్రతిరోజు ఈ ఏరియాకి వస్తారు కానీ ఈ కాలువపై రాళ్లు తొలగించడంతో వాహనదారులు, పాదచారులు చాలా ఇబ్బంది పడుతున్నామని.దీనిపై జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ దుష్టుసారించి ఏలూరులో పారిశు ధ్యాన్ని చక్కదిద్దుతారని ప్రజలు కోరుకుంటున్నారు

# ఈనెల 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**అమరావతి** ఈనెల 22న ఏపీ కెబినేట్ మీటింగ్.. అలాగే 24 నుంచి 5 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నట్లు సమాచారం. నిజానికి నేడు కెబినేట్ సమావేశం, గురువారం నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం అనుకుంది. అయితే, కొందరు మంత్రులు ఛార్జ్ తీసుకోకపోవడంతో వాయిదా వేయనున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీకి మాజీ మంత్రి రాజీనామా

మాజీ మంత్రి, ప్రకాశం జిల్లా దర్శి మాజీ ఎమ్మెల్యే శిద్దా రాఘవరావు వైసీపీకి రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి పంపారు. వ్యక్తిగత కారణాల రీత్యా పార్టీ నుంచి తప్పుకుంటున్నట్లు శిద్దా ప్రకటించారు. 2014లో చంద్రబాబు హయాంలో మంత్రిగా పని చేసిన శిద్దా 2019లో ఒంగోలు టీడీపీ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం టీడీపీకి రాజీనామా చేసి వైసీపీలో చేరారు.

# ఆర్టీసీ మహిళా సిబ్బందికి సీఎం అభినందనలు

**కరీంనగర్** ఆర్టీసీ మహిళా సిబ్బందికి సీఎం అభినందనలు కరీంనగర్ బస్‌స్టేషన్‌లో గర్భిణికి కాన్పు చేసిన ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ మహిళా సిబ్బందికి అభినందనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సీఎం ట్విటర్‌లో పోస్టు పెట్టారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీలకు కాంగ్రెస్ వల..!?



**హైదరాబాద్** తెలుగుదేశం లో ఉన్నప్పటి నుండి కడియం శ్రీహరి సన్నిహితులుగా ఉన్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, శాసనమండలిలో బలం పెంచుకునే దిశగా పావులు కదుపుతున్న కాంగ్రెస్. ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారాసను బలంగా దెబ్బకొట్టాలనే ఆలోచనతో పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ. ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండా ప్రకాష్ లకు కాంగ్రెస్ కండువా కప్పించాలని మాజీయంపి రామసహాయం సురేందర్ రెడ్డి సహాయం కోరిన కాంగ్రెస్ పార్టీ. వారిద్దరితో చర్చించే బాధ్యత ఖమ్మం యంపి రామసహాయం రఘురాంరెడ్డి కి అప్పగింత. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆరుగురు ఎమ్మెల్సీలలో పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, సిరికొండ మధుసూదనాచారి మినహా, మిగిలిన నలుగురి పైన కాంగ్రెస్ గురి పెట్టింది.

# జగన్ అసెంబ్లీకి వెళ్తారా..?

**అమరావతి :** ఏపీ మరో రెండ్రోజుల్లో అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ప్రొటెం స్పీకర్ ఎమ్మెల్యేలతో తొలిరోజు ప్రమాణ స్వీకారం చేయిస్తారు. గత ఎన్నికల్లో 151 సీట్లతో చరిత్ర సృష్టించిన వైసీపీ ఈసారి 11 సీట్లకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హోదానూ కోల్పోయింది.ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తారాదా అన్నది ఆసక్తికరంగా మారింది. రాని పక్షంలోసమావేశాల అనంతరం స్పీకర్ ఛాంబర్లో ఆయన ప్రమాణ స్వీకారం చేస్తారు.

# రాజ్ భవన్ ముట్టడి
### - నీట్ పరీక్షపై కొనసాగుతున్న ఆందోళన..

**హైదరాబాద్** నీట్ పరీక్ష ను రద్దు కోరుతూ బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో రాజ్ భవన్ ముట్టడి జరిగింది. దాంతో పోలీసులు బి.ఆర్.ఎస్.వి నాయకులను అదుపులోకి తీసుకున్నారు.తరువాత వారిని ఎస్.ఆర్.నగర్ పి.ఎస్ కి తరలించారు. గెల్లు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుపై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కేంద్ర మంత్రులు గా ఉన్న కిషన్ రెడ్డి , బండి సంజయ్ లు నీట్ పరీక్ష అవకతవకలపై ఎందుకు స్పందించలేదు..? గవర్నర్ చొరవ తీసుకొని ఈ సమస్యను పరిష్కరించాలని అన్నారు.బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర నాయకులు తుంగ బాలు మాట్లాడుతూ వెంటనే నీట్ పరీక్ష ను రద్దు చేయాలి. దీనిపై వెంటనే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ స్పందించక పోతే రాబోయే రోజులలో బి.ఆర్.ఎస్.వి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని అన్నారు.

# ఇకపై ప్రకటనలకు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి

**హైదరాబాద్** ఇకపై ప్రకటనలకు స్వీయ ధ్రువీకరణ తప్పనిసరి ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రకటనలను జారీ చేయాలంటే. ప్రకటనలు ఇచ్చే వ్యాపార సంస్థలు, వ్యక్తులు ఇకపై స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇవి మంగళవారం నుంచే అమలులోకి రానున్నాయి. ఈ నిబంధనను అమలు చేయడంలో ఇబ్బందులు తప్పకపోవచ్చని ప్రకటనకర్తలు,ప్రకటనల ఏజెన్సీల వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# భర్తను కొట్టి చంపిన భార్య, బంధువులు

**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం, గుడుగుండ్లపాలెం లో దారుణం జరిగింది. భార్య భర్తల మధ్య గొడవల నేపథ్యంలో భర్త చిరంజీవిని భార్య అరుణ, ఆమె బంధువులు కొట్టి చంపారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. భార్య అరుణ తల్లి గారి ఇంటి దగ్గర గుడుగుండ్లపాలెం లోనే ఉంటోంది. సోమవారం నాడు భార్య దగ్గరికి వచ్చి గొడవ చేసిన క్రమంలో భర్త చిరంజీవి నీ కట్టేసి కొట్టినట్టు సమాచారం. దెబ్బలకు చిరంజీవి మృతి చెందాడు.చ పాలకవీడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కురువలకు సముచిత స్థానం కల్పించాలి



**కౌతాళం** కర్నూలు జిల్లాల్లో ఉన్న కురువులకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పించాలని కర్నూలు జిల్లా కురవ సంఘం సహాయ కార్యదర్శి మరియు కౌతాళం మండల అధ్యక్షులు కురువ వీరేష్ కోరారు.. మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కురువలను నమ్మి రెండు ఎంపీ ఒక ఎమ్మెల్యే స్థానాన్ని కేటాయించిన చంద్రబాబుకు ముగ్గురుని గెలిపించి కానుకగా ఇచ్చామని అందుకు కురువులకు ఒక మంత్రి పదవి ఇచ్చినందుకు చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని హర్ష వ్యక్తం చేశారు... అలాగే కర్నూలు జిల్లాలో ఉన్న కురువులకు మా కర్నూలు జిల్లా కురవ సంఘం అధ్యక్షుడు మాన్వి దేవేంద్రప్ప కు కేడిసిసి బ్యాంక్ చైర్మన్ పదవి ఇవ్వాలని అలాగే కర్నూలు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని వీళ్ళిద్దరూ పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీ కోసం పోరాడుతున్నారని తెలుగుదేశం పార్టీని నమ్ముకొని పార్టీ సిద్ధాంతాల కోసం పనిచేశారని ఇలాంటి వాళ్లకు తప్పకుండా పదవి ఇవ్వాలని కోరుకుంటున్నాను... ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు కురువ రమేష్ కురువ శివకుమార్ అనిమేష్ బీరప్ప దేవేంద్ర రమేష్ వీరలింగ రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అల్లర్ల కేసులో పలువురు అరెస్టు
### - అదుపులో శాంతి భద్రతలు - జిల్లా ఎస్పి డా.బి.బాలస్వామి




**మెదక్** మెదక్ పట్టణంలో ఇరు వర్గాల్లో జరిగిన గొడవలు అదుపులోకి వచ్చాయని గొడవలకు కారణమైన ఒక వర్గానికి చెందిన 16 మందిని మరో వర్గానికి చెందిన 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామని అన్నారు. రెండు వర్గాల మధ్య జరిగిన గొడవల కారణాంగా ఇతర జిల్లాల నుంచి పోలీస్ ఫోర్స్ తెప్పించి అంతా అదుపులోకి తెచ్చినట్టు తెలిపారు. సోషల్ మీడియా వేదిక అనగా వాట్సాప్, ట్విట్టర్,ఫేస్ బుక్ మొదలైన వాటి ద్వారా వచ్చే ఎలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని సూచించారు. ఎవరైనా ఉద్దేశ్యపూరకంగా సోషల్ మీడియాలో కానీ మరే ఇతర రకంగా గొడవలు పెట్టాలనుకుంటే వారిపై చట్ట పరమైన చర్యలు ఉంటాయని, సోషల్ మీడియా పై నిఘా నడుస్తున్నదని గొడవలకు కారణమైన ఎవరిని వదలమని హెచ్చరించారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో పెట్టవద్దని, తప్పుడు, రెచ్చగొట్టే ఆరోపణలు అలాగే శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన,షేర్ చేసినా తగిన చర్యలు తప్పవని గొడవలకు సంబంధించిన అన్ని వీడియోలు ఉన్నాయని, వాటి ఆధారంగా నిందితులను గుర్తించామని చెప్పారు. ఇట్టి గొడవలపై సమగ్ర విచారణ జరుగుతున్నదని గొడవలకు కారణమైన ఎవరిని విడిచిపెట్టేది లేదని ఎవరు కూడా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఏమైనా అనుమానాలు ఉంటే సంబందిత అధికారులను సంప్రదించాలని అన్నారు.

# బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలుతో రూ.2 వేల కోట్లు అదనపు భారం
### - జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్‌కు వివరాలు అందించిన విద్యుత్ అధికారి రఘు



**హైదరాబాద్ :** బహిరంగ మార్కెట్‌లో విద్యుత్ కొనుగోలు చెయడంతో రూ.2 వేల కోట్లు అదనపు భారం తెలంగాణపై పడిందని విద్యుత్ అధికారి రఘు తెలిపారు. బిఆర్ఎకె భవన్‌లో భద్రాద్రి, యదాద్రి విద్యుత్ ప్లాంట్లు, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోళ్లపై జస్టిస్ నరసింహా రెడ్డి కమిషన్ విచారణ జరుపుతోంది. కమిషన్‌కు విద్యుత్ అధికారి రఘు వివరాలు అందించారు. కమిషన్ కార్యాలయానికి టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం కూడా వచ్చారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో రాష్ట్ర ప్రభుత్వం ఎంఒయు చేసుకుందని, ఛత్తీస్‌గఢ్ డిస్కంలతో అప్పటి తెలంగాణ ప్రభుత్వం డిస్కంలు పిపిఎ చేసుకున్నాయని, ఛత్తీస్‌గఢ్‌తో చేసుకున్న పిపిఎలకు ఇంతవరకు ఆమోదం లభించలేదని రఘు పేర్కొన్నారు.భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను నామినేషన్ పద్ధతిలో బిహెచ్ఎల్‌కు అప్పగించారని, కాంపిటేటివ్ బిడ్డింగ్ వెళ్తే ఆలస్యం అవుతుందని, నామినేషన్ పద్ధతిలో బిహెచ్ఇఎల్‌కు ఇచ్చారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌లో ఇప్పటికే చాలా సమస్యలు వస్తున్నాయని, భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో నాణ్యత లేని యంత్రాలు ఉపయోగించారని, భద్రాద్రి పవర్‌ప్లాంట్‌ను గోదావరి ఒడ్డున నిర్మించడంతో గోదావరి వరదలు వచ్చి ప్రతీసారి ప్లాంట్ మునిగిపోతుందన్నారు. సాంకేతిక పరమైన అంశాలు దృష్టిలో పెట్టుకోకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్ పెట్టారన్నారు. బొగ్గు గనులకు 280 కిలో మీటర్ల దూరంలో యాదాద్రి పవర్ ప్లాంట్ పెట్టారని, బొగ్గు గనులకు దూరంగా పెట్టడంతో రవాణా ఛార్జీలు పెరుగుతాయన్నారు.

# బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థిపై చేయిచేసుకున్న ఎసిపి



బిజెపి ఎంఎల్ఎ అభ్యర్థిపై ఎసిపి చేయిచేసుకోవడం సంచలనం సృష్టించింది. ఓ హోటల్ మూసివేస్తుండగా బిజెపి నేత అమర్ సింగ్ పోలీసులతో వాగ్వాదానికి దిగడంతో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు ఫిర్యాదు చేస్తానని చెప్పాడు. దీంతో వెంటనే అమర్ సింగ్‌పై ఎసిపి కిషన్ చేయి చేసుకున్నాడు. దీంతో అమర్ సింగ్ మద్దతుదారులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కార్వాన్ బిజెపి అభ్యర్థిగా కిషన్ సింగ్ పోటీ చేశారు. ప్రజాప్రతినిధులు పోలీసులతో మర్యాదగా వ్యవహరించాలని లేకపోతే ఇలానే జరుగుతుందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

# నేడు ప్రముఖ మిమిక్రీ కళాకారుడు పద్మశ్రీ డాక్టర్ నేరెళ్ళ వేణుమాధవ్ వర్ధంతి

నేరెళ్ళ వేణుమాధవ్ తెలంగాణకు చెందిన ప్రఖ్యాత మిమిక్రీ కళాకారుడు. వరంగల్ పట్టణం లోని మట్టెవాడలో శ్రీహరి, శ్రీలక్ష్మి దంపతులకు 1932 డిసెంబరు 28న జన్మించారు. వీరికి ధ్వన్యనుకరణ సామ్రాట్ అనే బిరుదు కూడా ఉంది. మొదట్లో చిలకమర్తి లక్ష్మీనరసింహం రాసిన ప్రహసనాల్లో నటించి తన ప్రతిభను చాటుకున్నా అప్పటి ప్రముఖ నటులు చిత్తూరు నాగయ్య, వేమూరు గగ్గయ్య, మాధవపెద్ది వెంకట్రామయ్య తదితరుల సినిమాల ప్రభావంతో మిమిక్రీ కళపై మొగ్గు చూపాడు. 1947 నుంచి ఈయన మిమిక్రీ ప్రదర్శనలు ఇవ్వడం ప్రారంభించాడు. తెలుగులోనే కాక ఇతర భాషల్లో కూడా ప్రదర్శనలు ఇచ్చాడు. ఐక్యరాజ్య సమితిలో కూడా ప్రదర్శన ఇచ్చాడు. 1953 లో ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించాడు. కేంద్రప్రభుత్వం ఈయనకు పద్మశ్రీ పురస్కారాన్నిచ్చి గౌరవించింది. విశ్వనాథ సత్యనారాయణ, సినారె మొదలైన ప్రముఖులు తమ రచనలను ఈయనకు అంకితమిచ్చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి కళా ప్రపూర్ణ, జె. ఎన్. టి. యు, కాకతీయ విశ్వవిద్యాలయాల నుంచి గౌరవ డాక్టరేట్లు అందుకున్నాడు. తిరుపతిలో ఈయనకు గజారోహణం, పౌరసన్మానం జరిగాయి. ఆయన స్వయంగా నేరెళ్ళ వేణుమాధవ్ సాంస్కృతిక సంస్థను స్థాపించి ప్రతి యేటా ఒక కళాకారుడిని సన్మానించాడు. హనుమకొండలో ఆయన పేరు మీదుగా డా. నేరెళ్ళ వేణుమాధవ్ కళాప్రాంగణం నిర్మించారు. పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ 2018, జూన్ 19వ తేదీ మంగళవారంనాడు తమ 85వ యేట కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన వరంగల్‌లోని స్వగృహంలో ఉదయం తుదిశ్వాస విడిచారు.

# నేడు హాస్యబ్రహ్మ జంధ్యాల వర్ధంతి

జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి తెలుగు సినిమా రచయిత, దర్శకుడు. జంధ్యాల అని ఇంటిపేరుతోటే సుప్రసిద్ధుడైన ఇతని అసలుపేరు జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి. ప్రత్యేకించి హాస్యకథా చిత్రాలు తీయటంలో ఇతనిది అందె వేసిన చెయ్యి. జంధ్యాల చెప్పిన ప్రసిద్ధ వాక్యం - నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వకపోవడం ఒక రోగం.. జంధ్యాల 1951 జనవరి 14 న పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో జన్మించాడు. బి.కామ్ వరకు చదువుకున్నాడు. చిన్నతనం నుండి నాటకాల పట్ల ఆసక్తిగా ఉండేవాడు. స్వయంగా నాటకాలు రచించాడు. ఆయన రాసిన నాటకాల్లో ఏక్ దిన్ కా సుల్తాన్, గుండెలు మార్చబడును ప్రముఖమైనవి. ఆయన నాటకాలు అనేక బహుమతులు అందుకున్నాయి. 1974లో జంధ్యాల సినిమా రంగ ప్రవేశం చేసాడు. శంకరాభరణం, సాగరసంగమం, అడవిరాముడు, వేటగాడు వంటి అనేక విజయవంతమైన సినిమాలకు మాటలు రాశాడు. ముద్దమందారం సినిమాతో దర్శకుడిగా మారి, శ్రీవారికి ప్రేమలేఖ వంటి చిరస్మరణీయ చిత్రాన్ని సృజించాడు. దర్శకుడిగా కాకుండా నటుడిగా సైతం మెప్పించాడు జంధ్యాల. కళా తపస్వీ దర్శకత్వం వహించిన 'ఆపద్బాంధవుడు'లో అద్భుతాభినయాన్ని కనపరిచి విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడు. నటుడిగా, రచయతగా రెండు పాత్రలను సమర్థవంతంగా పోషించి మెప్పించాడు జంధ్యాల. అంతేకాదు డబ్బింగ్ ఆర్టిస్ట్‌గా సైతం మెప్పించారు. ఆయనకు ఇద్దరు కూతుర్లు. వారి పేర్లు సాహితి, సంపద. జంధ్యాల 2001 జూన్ 19 న హైదరాబాదులో గుండె పోటుతో మరణించాడు.

# 45 రోజుల పసికందుపై పిచ్చికుక్క దాడి



పిచ్చికుక్క దాడిలో 45 రోజుల చిన్న బాబు మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్థుల తెలిపిన కథనం ప్రకారం..తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన నకిరేకంటి ముత్తయ్య, ఉప్పలమ్మ దంపతుల కుమార్తె రేణుకకు నెల్లికుదురు మండలం చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన వెంకన్నతో ఐదేళ్ల క్రితం వివాహమైంది. ఈ క్రమంలో వారికి మొదటి సంతానం బాబు పుట్టి అనారోగ్యంతో మృతి చెందగా, రెండో సంతానం లో బాబు జన్మించాడు. సంతానంలో జన్మించిన 45 రోజుల బాబును ఇంటి ఆరుబయట మంచంలో పడుకోబెట్టి ఇంట్లో గ్యాస్ పై ఉన్న వంటను చూడడానికి వెళ్లింది. ఇంట్లో నుంచి బయటకు వస్తుండగానే పిచ్చికుక్క బాబును ఎత్తుకెళ్లింది. తీవ్రంగా గాయపడిన చిన్న బాబును వరంగల్ ఎంజీఎం తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. రాత్రి మృతి చెందాడు. దీంతో మడిపెల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బైకును ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు..

## - మహిళకు గాయాలు

**గుంటూరు** నగరంలోని చుట్టుగుంట కూడలి ఎస్బీఐ బ్యాంక్ ఎదుట చిలకలూరిపేట వైపు నుంచి గుంటూరు వస్తున్న ఆర్టీసీ బస్సు మంగళవారం ఉదయం బైకను ఢీకొట్టింది. స్కూటీపై ఉన్న కోటమ్మ అనే మహిళ కాలుకు తీవ్ర గాయం అయింది. ఆమె బైక్పై వస్తూ చుట్టుగుంట సెంటర్ను దాటే ప్రయత్నం చేస్తోంది. అదే సమయంలో వేగంగా వస్తున్న అద్దంకి డిపో బస్సు ఢీకొంది. ట్రాఫిక్ వెస్ట్ సీఐ శ్రీనివాసరావు సంఘటనపై విచారణ చేపట్టారు.

# తూకంలో కోతలు... అదనపు వసూళ్లు

## - నాణ్యత ప్రమాణాలు గాలికి ...
## - పట్టింపులు లేని అధికారులు
## - కానరాని పర్యవేక్షణ....
## - జిల్లా కేంద్రమైన మండల కేంద్రమైన మోసాలకు నెలవు

**పెద్దపల్లి** అది జిల్లా కేంద్రమైన, మండల కేంద్రమైన పర్వాలేదు... ఇచ్చేవాడు ఎవరైనా మనకు కావాల్సింది డబ్బులు... జనాలు ఎలా పోయినా మాకేంటి.... జీతం డబ్బుల కంటే పెద్ద మొత్తంలో వచ్చే పైసలను ఎవరు వదులు కుంటారు... అనుకుంటున్నారేమో ఆయా శాఖల అధికారులు. ప్రజలకు నాణ్యతతో పాటు మోసం లేకుండాసేవలు అందించాల్సిన అధికారులు దుప్పటి వేసుకొని పడుకుంటున్నారు. హోటళ్ళు, కిరాణ షాపులు, చికెన్ సెంటర్ ఇలా చెప్పుకుంటూ పోతే మోసం చేయడానికి, వినియోగదారులను దోచుకొని జేబులు గుల్ల చేయాడానికి నిత్యం సదరు వ్యాపారస్తులు ఎదురు చూస్తూనే వున్నారు. ప్రజలకు ఏది నాణ్యమైనదో, తెలియక పోగా షాపుల వద్ద గ్రేడ్ ల వారిగా బోర్డులు పెట్టాల్సి ఉన్నా ఏ ఒక్క షాపు ముందు కనిపించడం లేదు. మరి అధికారులు ఈ విషయాలు ఎందుకు పట్టించుకోవడం లేదు. వినియోగదారులకు సరైన అవగాహన ఎందుకు కల్పించడం లేదు. పెట్రోల్ పంపుల్లో కల్తీ, పప్పు దినుసుల్లో కల్తీలు, చివరకు నిత్యావసరం వస్తువుల్లో కల్తీ జరుగుతున్నా సదరు శాఖ అధికారులు ఎందుకు స్పందించడం లేదు. వినియోగదారులు పిర్యాదు చేస్తే కానీ స్పందించనంత పని వారికేముందో ఆ దేవునికే తెలియాలి. వారు చేయాల్సిన పని నాణ్యమైన వస్తువులు వినియోగదారులకు అందేలా చూడాలి. కానీ వీరు చేస్తున్నదేమిటి. వినియోగదారులకు కాకుండా వ్యాపారులకు వంతపాడటమే వీరి డ్యూటీనా. జిల్లాలోనే ఇలా ఉంటే మండల, గ్రామస్థాయిల్లో అధికారుల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. మనం కొనుగోలు చేసే ప్రతి వస్తువును ఎంఆర్ పీ రేటుకు తీసుకొని, బిల్లు ఇవ్వాల్సి ఉన్నా ఎక్కడా కూడా ఇది జరగడం లేదు. దీని వల్ల ప్రభుత్వ ఆదాయనికి పెద్ద మొత్తంలో గండి పడుతుందనే చెప్పాలి. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి సేవ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తడం లోని ఆంతర్యం ఏమిటో సదరు అధికారులు చెప్పాలి. జిల్లా కేంద్రానికి, మండల కేంద్రాలకు అనుకొని ఉన్న ఊర్లలో మొదలుకొని, ప్రతి గ్రామ పంచాయతీ లలో ప్రతి కిరాణా షాపుల్లో ప్రతి వస్తువు మీద ఎం ఆర్ పీకంటే ఎక్కువ మొత్తంలో తీసుకుంటున్నారు. శీతల పానీయాల మీద కూలింగ్ చార్జీల పేరుతో అధిక మొత్తం వసూలు చేస్తున్నారు.

అలాగేగత సంవత్సరం కాలం నుండి జిల్లా కేంద్రంలోని చికెన్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్ గా మారి, దోచుకుంటున్నా పట్టించు కోకవడం, దీనికి తోడుగా తూకం వేయడంలో హస్త వాసి ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు మెండుగా వినిపిస్తున్నాయి. ఇలా నిత్యం ప్రజలను ఏదో ఒక చోట దోపిడీ చేయడంతోపాటు నాణ్యమైన వాటిని అందించడంలో కూడా మోసాలలకు తెగబడు తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించడంతో పాటు వినియోగదారులను చైతన్యం చేసే కార్యక్రమాలు, వారికి న్యాయమైన సేవలు అందించాలని పలు వర్గాల ప్రజలు కోరుతున్నారు

# చినుకు జాడేది...!

## - మబ్బులే తప్ప వర్షం పడని వైనం.
## - జూన్ లోనూ తప్పని ఒక్క ఫోత
## - ఎంతకి తగ్గని పగటి ఉష్ణోగ్రతలు



వానకాలం వచ్చినా మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ప్రస్తుతం పెద్దపెల్లి జిల్లాలో విభిన్న వాతావరణం నెలకొంది. అటు వ్యవసాయానికి అవసరమైన వర్షాలు కురువకపోవడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. అసలైన తొలకరి పలకరింపు కోసం రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతెడాది జూన్ లో ఒక మోస్తారుగా వర్షాలు పడ్డాయి, ఆరంభంలోనే వరుణుడు కొంత కరుణించడంతో రైతులు ఉత్సాహంగా ఖరీఫ్ సాగు పనులు చేపట్టారు. కానీ... ఈ ఏడాది వరుణుడి జాడ కనిపించడం లేదు. జూన్ మూర్ఘశిర కార్తి సగం కోటి కాలం గడిచిన నైరుతి రుతుపవనాల ప్రభావం ఎక్కడ కాన రావడం లేదు. వర్షాలతో చల్లబడాల్సిన వాతావరణం భానుడి భగ భగాలతో మండిపోతుంది. ఏప్రిల్, మే నెలల్లో సూర్య ప్రతాపంతో అల్లాడిన ప్రజలు... జూన్, లో వర్షాలతో కొంత సేద తేరచ్చని, ఆశించారు. కానీ అది నిరాశ అవుతుంది. దట్టమైన మబ్బులు పడుతున్నా. గాలి దుమారంతో కూడిన చిరుజల్లులే పడుతున్నాయి తప్ప ఇప్పటివరకు భారీ వర్షం నమోదైన దాఖలు లేవు. అయితే రోజురోజుకు ఉష్ణోగ్రతలు మళ్లీ పెరుగుతున్నాయి. మండే ఎండలకు ఊకపోత తోడవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు పెరగడమే కాక రాత్రిపూట కూడా వాతావరణం వేడి గానే ఉంటుంది. జూన్ తొలి వారంలోనే వర్షాలు ప్రారంభమై, రెండో వారం నాటికి వాతావరణం పూర్తిగా చల్లబడాలి. కానీ ఇప్పటికీ సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తూనే ఉన్నాడు. జిల్లాలో మంగళవారం సుమారు 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అటు గాలిలో తేమ 70% ఉండడంతో ప్రజలు ఊకపోతుతో అల్లాడిపోతున్నారు. మరో వారం రోజుల పాటు ఇవే ఉష్ణోగ్రతలు కొనసాగుతాయని వాతావరణం శాఖ హెచ్చరించడంతో ఆందోళన చెంచుతున్నారు. మృగశిర కార్తెకు ముందు రెండు రోజులు మాత్రమే, ఉరుములు, మెరుపుతో కొంత ఆశలు రేకెత్తించాయి. అయితేఆరితలోనే గాలులు వేయడంతో మేఘాలు తేలిపోయాయి. ఆ తర్వాత రోజు ఇదే పరిస్థితులు నెలకొంటున్నాయి. విత్తుకునేందు కొనేందుకు. మరి కొంత సమయం ఉన్నప్పటికీ సీజన్ ప్రారంభంలోనే కాలం కలిసి రాకపోవడంతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు.

# హోం శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం** కృష్ణాజిల్లా తాడిగడప లోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ని మంగళవారం జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ తో పాటు ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ వి డి ప్రసాద్, గన్నవరం డిఎస్పి జై సూర్య హోం మంత్రి కిఅభినందనలు తెలిపారు.

# పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహిస్తాను

## - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ



**న్యూ ఢిల్లీ** భూపతిరాజు శ్రీనివాస వర్మ ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ మంత్రి గా పదవీ స్వీకారం చేసారు. తరువాత అయన మీడియా తో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాపై ఉంచిన భాద్యతలు ను వమ్ము కాకుండా నిర్వర్తిస్తాను. నేను ఈ స్థాయికి రావడానికి జాతీయ, రాష్ట్ర నేతలు చాలా మంది సహకరించారు . 35సం. గా పార్టీ లో ఇస్తాయి కి తీసుకు ని రావడంతో కేంద్ర మంత్రి స్థాయిలోకి తీసుకుని వచ్చి న నాయకులకు ధన్యవాదాలు. రెండు శాఖ లకు నేను మంత్రి పి ఈరెండు శాఖ లకు మంచి పేరు తీసుకుని వస్తాను. ప్రభుత్వ పాలసిలకు అనుగుణంగా నిర్ణయాలు ఉంటాయి. పారిశ్రామిక వేత్తలు ప్రోత్సాహిస్తాను. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధానమంత్రి ఆలోచనలు కు అనుగుణంగా ముందు కు తీసుకు ని వెళ్తా ను. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తో సమావేశం అయి అభివృద్ధి కి కృషి చేస్తా. రాష్ట్రం నుండి వెనక్కు వెళ్లి న పరిశ్రమ లు తీసుకుని వస్తాను. పరిశ్రమలకు భూముల కేటియింపుకు చర్యలు. ఉపాధి అవకాశాలు పెంచుతాం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుపురంధేశ్వరి, సిఎం రమేష్, మంత్రి కింజరాపు రామ్మోహన్, మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ర తో పాటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లతో చర్చించి రాష్ట్ర అభివృద్ధి లో కీలక పాత్ర వహిస్తాను. ఎమ్మెల్యేలు సహకారం తో నరసాపురం పార్లమెంట్ అభివృద్ధి కి కృషి చేస్తా. వైజాగ్ స్టీల్ విషయం లో కేంద్ర ప్రభుత్వం విధాన పరంగా నిర్ణయం. చంద్రబాబు, పవన్ ఎన్డీయే కూటమి అధికారంలోకి ఉన్నాం. వారి తో సమావేశం అనంతరం విశాఖ ఉక్కు పైవివరాలు ప్రకటిస్తాం. యువతకు పరిశ్రమ లు ద్వారా ఉపాధి కల్పించడ మే నా లక్ష్యమని అన్నారు.

# కన్నాల కవి లక్ష్మణ్‌కు సన్మానం



తిరుపతి లోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ సంస్థ శ్రీ కళవేదిక తెలుగుశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాతీయ శతాధిక సాహిత్య కవి సమ్మేళనం లో మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన పోయిల లక్ష్మణ్ పాల్గొని పల్లెటూరి జానపద గీతం ఆలపించారు. అతని జానపదాన్ని మెచ్చిన సంస్థ నిర్వాహకులు కవి లక్ష్మణ్ ను సన్మానం నిర్వహించి ప్రశంస పత్రంతో పాటు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డా.కత్తిమండ ప్రతాప్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి డా. ధానాసి ఉషరాణి, వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి పి. కుసుమ కుమారి, పంచ గుణిత సహస్రావధాని తి.తి.దే. సభ్యులు డా. మేడసాని మోహన్, తెలుగు రాష్ట్రాల కవులతో పాటు తమిళ, కన్నడ కవులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్



**బద్వేలు** రాయచోటి పట్టణంలో ఇటీవల ఒంటరిగా రోడ్డుపై వెళుతున్న మహిళల మెడలో దొంగతనం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విషయమై సీఐ సుధాకర్ రెడ్డి ఆదేశాలతో ఎస్సై భక్తవత్సలం మరియు సిబ్బంది కొత్తపల్లి ఏరియాలో నివాసం ఉండే షేక్ మహమ్మద్ మోసిన్ అను వ్యక్తిని అరెస్టు చేసి గౌరవ రాయచోటి కోర్టు యందలి హాజరు పరుచగా గౌరవ కోర్టు వారు ముద్దాయికి 14 రోజుల రిమాండ్ ను విధించడం జరిగినదని తెలుపడమైనది. అలాగే ముద్దాయి వద్ద 26 గ్రా" గొలుసు, 40 గ్రాములు కలిగిన 2 గొలుసులను స్వాధీన పరుచుకున్నామని, వీటి విలువ సుమారు 4 లక్షల రూపాయలు ఉంటుందని,అలాగే దొంగతనానికి ఉపయోగించిన సుజుకి ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశామని తెలుపడమైనది. ఈ ఆపరేషన్ ప్రక్రియలో సిబ్బంది జగన్,బర్కత్,మహేంద్ర మరియు సురేంద్రలు పాల్గొన్నారు.

# నైపుణ్యత పరీక్షలను ప్రారంభించిన ఆర్ జి 3. జి ఎం



రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమ స్టేడియంలో ఇ.పి. ఆపరేటర్ ట్రెయినీ డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ-3 ఏరియా జనరల్ మేనేజర్ సుధాకర్ రావు మంగళవారం ప్రారంభించారు. ఇ.పి.ఆపరేటర్ ట్రెయినీ (కేటగిరీ-5) ఉద్యోగ నియామకాలకు సంబంధించి సింగరేణి సంస్థ అంతర్గత అభ్యర్థుల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్న డ్రైవింగ్ నైపుణ్యతా పరీక్షలను ఆర్.జీ -3 ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.సుధాకర రావు ప్రారంభించారు. అనంతరం పరీక్ష జరుగు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో మూడు రోజుల పాటు అనగా 18 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రామగుండం-2, రామగుండం-3, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఏరియాల అభ్యర్థులకు డ్రైవింగ్ నైపుణ్యతా ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా నిర్వహిస్తామని అన్నారు. అభ్యర్థులు పరీక్షలకు నిర్దేశిత సమయంలో హాజరై తమ ప్రతిభను కనబరిచి అర్హత సాధించాలని ఆకాంక్షించారు. ఈ నైపుణ్యతా పరీక్షలలో అర్హత సాధించినవారు ఈ నెల 30వ తేదీన నిర్వహించే వ్రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్, ఎస్వోటుజిఎం జి.రఘుపతి, కార్పొరేట్ పర్సనల్ డీజీఎం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ ఆర్.శ్రీనివాస్, డీజీఎం ఐ.ఈ కె.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, అధికారులు కే.మారుతి, గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, వేణుగోపాల్, రాజేశం, జి.వి.వి. సత్యనారాయణ, లింగమూర్తి, జనార్ధన్ తోపాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలి

## - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి :** అధికారులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలోని అన్ని శాఖలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఐడిఓసి లో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్లాంటును పరిశీలించారు. మొదటి విడతగా ఏర్పాటు చేసిన 100 కిలో వాట్స్ సామర్థ్యం కలిగిన సోలార్ ప్లాంట్ ద్వారా కలెక్టర్ కార్యాలయం వరకు సోలార్ విద్యుత్ వినియోగిస్తున్నామని ఆయన తెలిపారు. ఒక్క రోజు దాదాపు 429 యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినట్లు ఆయన తెలిపారు. విద్యుత్ పొదుపు చేయాలనే లక్ష్యంతో ఐడిఓసి కార్యాలయంలో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని, విడతల వారిగా అన్ని శాఖలకు సోలార్ ప్లాంట్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏఓ మహేష్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వానొస్తే... హైదర్ బాద్...

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరం పేరుకు విశ్వనగరం..వానొస్తే నరకం. కొద్దిపాటి వానస్తే చాలు మెయిన్ రోడ్లలలో నీరు నిలిచిపోతుంది. దీనితో వాహనదారులు నానా యాతన పడుతున్నారు. గత ప్రభుత్వాలు ఈ సమస్యపై ఏనాడూ దృష్టి పెట్టకపోవడంతో వానాకాలంలో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అవుతన్నాయి. ఇళ్లలోకి నీరు వచ్చి చేరడంతో ఖరీదైన వస్తువులన్నీ పాడైపోతున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. అయితే తెలంగాణలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ఇకపై ఈ సమస్యలకు పరిష్కారం లభించనుంది. జీహెచ్ఎంసీ అధికారులు దీనిపై కార్యాచరణ సిద్ధం చేశారు. నెల రోజుల వ్యవధిలో దీనికి సంబంధించిన పనులను పురపాలక శాఖ ఆధ్వర్యంలో బల్దియా అధికారులు మొదలు పెట్టి పూర్తి చేయబోతున్నారు. వర్షాలతో చెరువులుగా మారే ప్రాంతాల్లో దానికి సమాంతరంగా పెద్ద సంపు తవ్వి అందులోకి మళ్లించే ఏర్పాటు చేయనున్నారు. ఈ సంప్ నుంచి నీటిని మోటార్ల ద్వారా సమీపంలోని అతిపెద్ద నాలాలకు తరలిస్తారు.ఏకధాటిగా 2సెం.మీ.ల వర్షం పడితే చాలు దాదాపు 50చోట్ల చెరువుల్లా మారుతున్నాయి. ఇందులో 20 వరకు ప్రధాన ప్రాంతాల్లో మోకాలి లోతు నీరు నిలుస్తోంది. మొదటి దశలో 12 చోట్ల సంపులు నిర్మించాలని నిర్ణయించారు. పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఈ నెలాఖరుకే పనులు పూర్తి చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ నుంచి శంషాబాద్ వెళ్లే మార్గంలో పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ హైవే కింది భాగంలో పిల్లర్ నంబర్ 264 శివరాంపల్లి దగ్గర భారీ వర్షం పడితే ఈ ప్రాంతం చెరువుగా మారుతోంది. రోడ్డుపై నీరు నిల్వ ఉండకుండా దీనికి సమీపంలోని ప్రభుత్వ స్థలంలో 1.50లక్షల లీటర్ల సామర్థ్యంతో సంపును నిర్మించనున్నారు. ఈ నీటిని వెంటవెంటనే మోటార్ల ద్వారా బుల్కాపూర్ నాలాలోకి తరలిస్తారు.హుస్సేన్‌సాగర్ చుట్టూ నీరు నిల్చే ప్రాంతాల్లోనూ ఇలాగే సంపుల నుంచి సాగర్‌లోకి పంపించనున్నారు.రాజ్‌భవన్ రోడ్డులోని లేక్ వ్యూ అతిథి గృహం దగ్గర సంపును తవ్వబోతున్నారు. మొదటి దశ పనులు పూర్తయిన తరువాత రెండో దశలో మరికొన్నిచోట్ల నిర్మించాలని నిర్ణయించారు

**సిటీలో 25 వేలకుపైగా మ్యాన్ హోల్స్** హైదరాబాద్ లోని రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. ప్రతీరోజూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదువుతూనే ఉంటాయి. ఇక వర్షం కురిసిందంటే కిలో మీటర్ దూరం వెళ్లాలంటే గంటల సమయం పడుతుంది. దీనికితోడు ఎక్కడ మ్యాన్ హోల్లు ఉంటాయోనన్న ఆందోళన. పలువురు వాహనదారులు మ్యాన్ హోల్లలో పడి మరణించిన సందర్భాలు ఉన్నాయి. అయితే, గ్రేటర్ వ్యాప్తంగా ఉన్న లోతైన మ్యాన్ హోళ్లను ప్రజలు గుర్తించేలా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. అవి అత్యంత ప్రమాదకరమని చెప్పేలా వాటికి ఎరుపు రంగును అద్దుతోంది.గ్రేటర్ పరిధిలో మొత్తం 25వేలకుపైగా లోతైన మ్యాన్ హోళ్లు ఉన్నాయి. వీటిపై సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయడంతోపాటు, వాటిని ప్రజలు తేలికగా గుర్తించేందుకు ఎరుపు రంగు పూస్తున్నారు. తద్వారా వానా కాలంలో, వర్షాలు పడిన సమయంలో మ్యాన్ హోళ్లలో పడకుండా ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేసేందుకు అవకాశం ఉంటుంది. ఇదిలాఉంటే.. నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసినప్పుడు రహదారులపైకి భారీగా వర్షపు నీరు చేరుతుంది. ఆ నీరు వెళ్లుందుకు కొందరు మ్యాన్ హోళ్లను తెరుస్తుంటారు. తద్వారా వాహనదారులకు ప్రమాదం పొంచిఉంటుంది. అలాంటి పరిస్థితి లేకుండా జలమండలి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. దీనికితోడు మ్యాన్ హోళ్లను ఎవరైనా తెరిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని అధికారులు హెచ్చరిస్తున్నారు. జలమండలి చట్టం 1989 సెక్షన్ 74 ప్రకారం అక్రమంగా మ్యాన్ హోళ్లు తెరిస్తే క్రిమినల్ కేసులు పెట్టే అధికారం జలమండలికి ఉంది. దీంతో ఎవరైనా తమ ఇష్టానుసారంగా ఎరుపు రంగువేసిన మ్యాన్ హోల్స్ తెరిస్తే ఇక నుంచి జైలు ఊచలు లెక్కించాల్సిందే. నగర వాసులు ఎరువు రంగు వేసిన మ్యాన్ హోల్స్ జోలికి ఎట్టిపరిస్థితుల్లో వెళ్లకండి. మరోవైపు సీవరేజ్ సమస్యలు ఉంటే ప్రజలు లమండలి వినియోగదారుల సేవా కేంద్రం 155313కు ఫోన్ చేసి సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

# నిండా ముంచేస్తున్న సైబర్ నేరగాళ్లు

**హైదరాబాద్ :** ఇన్‌స్టా.. స్నాప్‌చాట్.. ఫేస్‌బుక్.. వాట్సాప్.. ఇలా అన్ని రకాల సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను ఉపయోగించి కొంతమంది సైబర్ నేరగాళ్లు నిలువునా దోచేస్తున్నారు. రోజూ కొన్ని వేల మంది అమాయకులు సైబర్ చీటర్స్ చేతిలో మోసపోయి.. లక్షలాది రూపాయల డబ్బు పోగొట్టుకుంటున్నారు. అలాంటి బాధితులు ధైర్యంగా వచ్చి ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు పోలీసులు. సైబర్ క్రైమ్స్ కేసుల ఎఫ్ఐఆర్ విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సూచనలు చేశారు.అయితే ఈ ఏడాదిలో ఇప్పటివరకు సైబర్ మోసాలపై జనాభా ఎక్కువ పైగా కేసులో ఒక్క బంజర హిల్స్ పోలీస్ స్టేషన్లో మాత్రమే నమోదు అయ్యాయి అంటే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు ఫోన్ లోకి వచ్చే లింకులను నొక్కడంతో అక్కడ మొదలయ్యే మాటలు చివరకు డబ్బులు పోగొట్టే పరిస్థితులకు దారితీస్తోంది. గత కొంతకాలం నుంచి సైబర్ మాసాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రధాన కూడళ్ల వద్ద, హాస్పిటల్స్ వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు పోలీసులు.మీరు కరెంటు బిల్లు చెల్లించలేదంటూ మీ కరెంటు మీటర్ కట్ చేస్తామని ఓ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ కు ఫోన్ చేశారు సైబర్ కేటుగాళ్లు. తాను డబ్బులు చెల్లించినట్లు చెప్పినప్పటికీ వినకుండా ఓ లింకును పంపించి అందులో చెల్లించాల్సిందిగా బురిడీ కొట్టించారు. ఆ తర్వాత లింకును ఓపెన్ చేసి డబ్బులు చెల్లించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి తాను మోసపోయినట్లు గ్రహించి బంజారా హిల్స్ పోలీసులను ఆశ్రయించారు. మరోవైపు ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చిన పార్సెల్‌లో డ్రగ్స్ ఉన్నాయని, నకిలీ డాక్యుమెంట్ సైతం మీరు తీసుకెళ్తున్నారు అంటూ భయభ్రాంతులను గురిచేసి డబ్బులను దోచుకుంటున్నారు సైబర్ కేటుగాళ్లు.ఈ విధంగా రకరకాల మోసాలకు పాల్పడుతున్న సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మధురానగర్, పంజాగుట్ట, బోరబండ, మాసబ్ ట్యాంక్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచూ సిబ్బంది తోపాటు అధికారులు అవగాహన కార్యక్రమాలు ఇస్తున్నారు. ఇక మోసపూరితమైన ఆన్‌లైన్ యాప్స్ లో పెట్టుబడులు పెట్టిన నష్టపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలని ఎవరైనా ఇలాంటి మోసాలకు పాల్పడితే డయల్ హండ్రెడ్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాల్సిందిగా కోరుతున్నారు. కస్టమర్ కేర్‌కు సంబంధించిన నెంబర్లను ఫోన్ లింక్స్ ను ఓపెన్ చేసి తమ అకౌంటు డీటెయిల్స్ ను అపరిచిత వ్యక్తులకు తెలియకుండా జాగ్రత్త పడాలని పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. స్పామ్ లింక్‌లు, ఫ్రాడ్ అప్లికేషన్లను క్లిక్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలంటున్నారు పోలీసులు.

# పార్టీ ప్రక్షాళనకు గులాబీ రెడీ

**హైదరాబాద్ :** రోజురోజుకూ గులాబీ పార్టీ కార్యకర్తలలో ఆందోళన పెరిగిపోతోంది. అసెంబ్లీ తర్వాత కొద్దో గొప్పో పుంజుకుంటుంది పార్టీ అని భావించిన నేతలకు జీరో ఫలితాలను చూసి జీర్ణించుకోలేకపోతున్నారు. కనీసం ఓటమికి కారణాలు కూడా విశ్లేషించుకునే పరిస్థితిలో లేని పార్టీ అగ్ర నేతల వ్యవహార శైలితో ఇక పార్టీ మార్పు తప్ప వేరే గత్యంతరం లేని పరిస్థితికి వచ్చారు. గులాబీ పార్టీ బాస్ కేసీఆర్ కూడా ఎన్నడూ లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఇలాంటి పరిస్థితిలో పార్టీని, క్యాడర్ ని చేయిజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత తనపైనే ఉంది. అందుకనే బీఆర్ఎస్ ను బతికించుకునే పనిలో ఉన్నారని సమాచారం.రెండు పర్యాయాలు తెలంగాణను ఏకచ్ఛత్రాధిపత్యంగా పరిపాలించిన నేత కేసీఆర్. ఇన్నాళ్లూ ఆయన చెప్పిందే వేదం..ఆయన మాటే శాసనం గా ఉండేది. ఇప్పుడు కార్యకర్తలు కనీసం కేసీఆర్ ను సైతం లెక్కచేయని పరిస్థితి నెలకొంది. ఇలాంటి పరిస్థితిలో కేసీఆర్ బిగ్ స్కెచ్ వేసే పనిలో ఉన్నారు. పార్టీని బతికించుకోవాలంటే కేవలం నాయకత్వ మార్పు తప్ప వేరే దారి కనబడటం లేదు. అంటే కారు ఓనర్ కేసీఆర్ అయినా దానిని నడిపించే సమర్థుడైన డ్రైవర్ కోసం వెదికే పనిలో ఉన్నట్లు సమాచారం. అయితే కేసీఆర్ ఈ సారి పార్టీ కీలక మీటింగ్ పెట్టి తన మనసులోని ఈ నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ పండితులు అంటున్నారు.కేసీఆర్ ఒక వేళ ఇలాంటి నిర్ణయమే తీసుకుంటే కేసీఆర్ తర్వాత పార్టీని నడిపించే నాయకుడు ఎవరు కెటీఆర్ అని కొందరు, హరీష్ రావు అని మరికొందరు ఊహాగానాలు చేస్తున్నారు. అయితే ఇందుకు కేసీఆర్ సుముఖంగా లేరని తెలుస్తోంది. ఇప్పటికే కుటుంబ పార్టీగా ముద్ర వేయించుకున్న బీఆర్ఎస్ పార్టీకి ఇలాంటి నిర్ణయాలతో లాభం ఉండకపోగా నష్టం ఎక్కువగా ఉందని కేసీఆర్ భావిస్తున్నారట. ఒకప్పుడు దళితుడిని ముఖ్యమంత్రి ని చేస్తా అని చెప్పిన కేసీఆర్ తన మాట నిలబెట్టుకోకపోవడం కూడా పార్టీ ఓటమికి కారణంగా భావిస్తున్నారు. ఇప్పుడు కూడా పార్టీని తన కంట్రోల్ లోనే ఉంచుకుని కేవలం అధ్యక్ష పదవిని ఎస్సీ, ఎస్టీ వర్గానికి చెందిన నేతకు అప్పగించాలని భావిస్తున్నారట కేసీఆర్.అత్యధిక స్థానాల్లో క్రాస్ ఓటింగ్ చేయటం ద్వారా గులాబీ పార్టీ ఎనిమిది సీట్లలో గెలవటానికి 'కమలానికి' దోహదపడిందనే అపవాదును మూటగట్టుకుంది. ఇలాంటి వైఫల్యాలన్నింటి నుంచి గట్టెక్కాలని భావించారో ఏమోగానీ?బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, పార్టీ ప్రక్షాళనకు నడుం బిగించారు.ఒకవేళ ఆయనకు పార్టీ పగ్గాలు అప్పజెబితే దళిత సామాజిక వర్గానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ప్రధాన కార్యదర్శి పదవిని అప్పగించాలని కేసీఆర్ భావిస్తున్నట్టు సమాచారం. దళితుణ్ని ముఖ్యమంత్రి చేస్తానన్న ఆయన, ఆ మాటను నిలబెట్టుకోలేదన్న అపవాదు కూడా ఉంది. ఈ క్రమంలో ప్రవీణ్ కుమార్‌నే అధ్యక్ష స్థానంలో కూర్చోబెడితే 'ఉభయ తారకం'గా ఉంటుందనే చర్చ కూడా కారు పార్టీలో జోరందుకుంది. ఈ విషయంపై కూడా కేసీఆర్ దృష్టి సారించినట్టు విశ్వసనీయ సమాచారం. ఇలా ముందుకెళితే గతంలో ఉన్న మచ్చను పోగొట్టుకోవచ్చు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను మళ్లీ దగ్గర చేసుకోవచ్చనే వ్యూహంతో కేసీఆర్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం...?

**హైదరాబాద్ :** అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మరో పొలిటికల్ ఫైట్‌కు తెలంగాణ శాసన మండలి వేదికకానుందా? చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ అధిష్టానం రెడీ అవుతోందా? అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పోల్చితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగలడంతో మండలిలో గుత్తాపై అవిశ్వాస తీర్మానం వైపు బీఆర్ఎస్ మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అధికార కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉంటున్న శాసన మండలి చైర్మన్ గుత్తాకు వ్యతిరేకంగా అవిశ్వాసం నెగ్గితే రాజకీయంగా పైచేయి చాటుకోవచ్చని బీఆర్ఎస్ అధిష్టానం ఉవ్విళ్లూరుతున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో శాసన మండలిలో తమ బలాన్ని పెంచుకునేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ కు సన్నద్ధమవుతోందన్న టాక్ వినిపిస్తోంది. మొత్తానికి మండలి ఛైర్మన్ గుతాపై బీఆర్ఎస్ పెట్టనున్న అవిశ్వాస తీర్మానం, దీన్ని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ అనుసరించనున్న వ్యూహాలు.. తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారాయి..శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారన్న వార్తలు రావడంతో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైంది. మండలి చైర్మన్ పై బీఆర్ఎస్ అవిశ్వాస తీర్మానం పెడితే ఆ పార్టీకి ఉన్న సంఖ్యా బలంతో తేలికగా నెగ్గుతుంది. సభలో బీఆర్ఎస్ అధిపత్యాన్ని గండి కొట్టేందుకు కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష వైపు మొగ్గు చూపుతోంది. బీఆర్ఎస్ నుంచి 14 మంది ఎమ్మెల్సీలను చేర్చుకుంటే మండలిలో కాంగ్రెస్ సంఖ్యాబలం 20కి చేరుకుంటుందని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. మొత్తం మీద మండలి చైర్మన్ గుత్తాపై పెట్టానున్న అవిశ్వాస తీర్మాన రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అవిశ్వాస తీర్మానాలతో అన్నింటిని కైవసం చేసుకుంటోంది. అసెంబ్లీ ఎన్నికలు విజయ దుందిభీ మోగించిన కాంగ్రెస్.. పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం ఆశించిన పెర్ఫామెన్స్ ప్రదర్శించ లేకపోయింది. మరోవైపు బీఆర్ఎస్ కు ఒక్క సీటు కూడా రాకుండా కాంగ్రెస్ ఖంగు తినిపించింది. శాసనసభలో బలం లేకపోయినా.. పెద్దల సభ శాసనమండలిలో ఆధిపత్యాన్ని ప్రదర్శించాలని బిఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్, బిజెపిల వైపు గోడ దూకేందుకు సిద్ధమవుతున్నారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్‌తో సన్నిహితంగా ఉండడం, పార్లమెంట్ ఎన్నికల టైంలో సుఖేందర్ రెడ్డి కొడుకు అమిత్ రెడ్డి కాంగ్రెస్ చేరడాన్ని బీఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలవేళ బీఆర్ఎస్‌లోని గుత్తా అనుచరులు మొత్తం గంపగుత్తగా కాంగ్రెస్ చేరారు. తొలుత అమిత్ రెడ్డి నల్గొండ, భువనగిరి నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ ఎంపీ టికెట్ ఆశించగా.. ఉమ్మడి జిల్లాకు చెందిన పార్టీ మాజీ ఎమ్మెల్యేలు వ్యతిరేకించారు. ఈ విషయాన్ని బీఆర్ఎస్ పెద్దలకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన సుఖేందర్ రెడ్డి.. కేసీఆర్, బీఆర్ఎస్‌పై ఫైర్ అయ్యారు. కేసిఆర్ చెప్పుడు మాటలు వినడం వల్లే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యామని ఎంపీ ఎన్నికల సమయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్ చేశాడు. ఈ పరిణామాల నేపథ్యంలో సుఖేందర్ రెడ్డిని చైర్మన్ పదవి నుంచి దింపాలని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు పొలిటికల్ సర్కిల్స్ లో టాక్. అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌లో నెగ్గడం ద్వారా అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేయవచ్చునే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతోందట. గుత్తాపై అవిశ్వాస తీర్మానంలో నెగ్గితే ఓ రకంగా రేవంత్ రెడ్డి దూకుడుకు చెక్ పెట్టినట్టేనని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి..తెలంగాణ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య 40 కాగా, ప్రస్తుతం రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఈ రెండు మినహాయిస్తే ప్రస్తుతం మండలిలో 38 మంది ఎమ్మెల్సీలు ఉన్నారు. మండలి చైర్మన్ పదవి నుంచి దింపడానికి మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజార్టీ ఉండాలి. ప్రస్తుతం 27 మంది సభ్యులు అవిశ్వాసానానికి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ప్రస్తుతం బీఆర్ఎస్ పక్షాన 31 మంది ఎమ్మెల్సీలు ఉన్నట్టు మండలి రికార్డులు చెప్తున్నాయి. కానీ దామోదర్ రెడ్డి, పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీగా గెలిచారు. చైర్మన్ సుఖేందర్ రెడ్డితో కలిపితే కాంగ్రెస్ సంఖ్య ఆరుకు పెరిగింది. వీరిని మినహాయిస్తే బీఆర్ఎస్ తరఫున 26 మంది ఉంటారు. ఎంఐఎంకు ఇద్దరు ఎమ్మెల్సీలు ఉండగా, బీజేపీ కి ఒకరు ఉన్నారు. టీచర్ ఎమ్మెల్సీలు ఇద్దరు ఓటింగ్ కు దూరంగా ఉండే అవకాశం ఉంది.ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో తిరుగులేని బలం ఉన్నా..

మండలిలో మాత్రం బీఆర్ఎస్ పార్టీదే పైచేయిగా ఉంది. పలు కీలక బిల్లుల ఆమోదం, ఇతర అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అడ్డంకిగా మారే పరిస్థితులు ఉన్నాయి.

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శాసనమండలిలో 'ఆపరేషన్ ఆకర్ష కు సిద్ధమవుతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. రాష్ట్రం ఏర్పడినపుడు శాసనసభలో బీఆర్ఎస్ కు తిరుగులేని బలం ఉన్నా.. శాసన మండలిలో మాత్రం కాంగ్రెస్‌దే ఆధిపత్యం ఉండేది. అప్పట్లో.. అధికార బీఆర్ఎస్? మండలిలోని మెజారిటీ కాంగ్రెస్ ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకుంది

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల మోత..

## భరించేది ఎలా



**హైదరాబాద్ :** ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేటు స్కూళ్లల్లో చేర్పిస్తున్నారు. ఖర్చు ఎంతైనా పర్లేదు? తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ఆరాటపడుతున్నారు. ఎన్ని కష్టాలు భరించైనా సరే?. యాజమాన్యాలు నిర్ణయించిన ఫీజులను చెల్లిస్తున్నారు.ఇక ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాల సంగతి చూస్తే?.నిర్ణయించిన ఫీజు కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ తీసుకునే పరిస్థితి ఉండదు. తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రతి ఏడాది కూడా ఫీజులు పెంచుతూ? రకరకాల కారణాలు చెబుతున్నారు. ఫీజులు మాత్రమే కాకుండా? పుస్తకాలతో పాటు స్టేషనరీ అంటూ మరో రూపంలో కూడా దండుకునే పనిలో ఉంటున్నారు. మరోవైపు ప్రభుత్వం ఎన్ని ఆంక్షలు, నిబంధనలు తీసుకొచ్చినప్పటికీ?. వీరి దూకుడుకు కల్లెం వేయలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి.విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నా?. లోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయి.హైదరాబాద్ తో పాటు రాష్ట్రంలోని చాలా పట్టణాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు ఇరుకైన భవనాల్లోనే నిర్వహిస్తున్నారు. 90 శాతం స్కూళ్ల పరిస్థితి ఇలాగే ఉంది. ఇరుకైన గదుల్లోనే తరగతులు జరుగుతున్నాయి. అందులోనూ సెక్షన్ వారీగా విభజిస్తూ?భవనమంతా పిల్లలతో కిక్కిరిసిపోయి ఉంటున్నాయి.విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం. వాటితోనే మానసికోల్లాసం కలుగుతుందని, దేహధారుఢ్యం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నప్పటికీ పెడచెవిన పెట్టేస్తున్నారు. ఎక్కువ సమయం స్కూల్ లోనే గడిపేస్తూ? పుస్తకాలతో కుస్తీ పడుతున్నారు. ఎంతసేపు చదువే ముఖ్యం అన్నట్లు? పాఠశాలలు వ్యవహరిస్తున్న తీరు ఉంటోంది. క్రీడా వసతులు లేక పలు రకాల ఆటలపై మక్కువ ఉండే విద్యార్థులు కూడా వెనకడుగు వేసే పరిస్థితులు ఉంటున్నాయి.ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలు?. విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఐదో తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులకు కొన్ని రకాల ప్రయోగత్మక (సైన్స్) పాఠాలు ఉంటాయి. వీటికి థియరీ క్లాసులు మాత్రమే చెబితే సరిపోదు. తప్పనిసరిగా ల్యాబ్ పాఠాలు ఉండాలి.అందులో మెరుగైన బోధన పరికరాలు ఉండేలా చూసుకోవాలి. దీనికంటూ ఓ ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. కానీ చాలా ప్రైవేటు బడుల్లో ఇలాంటి వాటికి చోటు ఉండటం లేదు. ఈ విషయంలో ప్రభుత్వ బడులు ముందంజలో ఉంటున్నాయి.ప్రతి బడిలోనూ గ్రంథాలయం ఉండాలి. చాలా బడుల్లో నామమాత్రంగా సింగిల్ రూమ్ లోనే ఏర్పాటు చేస్తూ? లెక్కలు చూపించుకుంటున్నారు. కొన్నింటిలో వాటి జాడే ఉండటం లేదు. ప్రైవేటు బడుల్లో అతిపెద్ద సమస్య శుభ్రమైన మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవటం?! వందలాది మంది విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నప్పటికీ? వారి సంఖ్యకు అనుగుణంగా వీటి నిర్మాణాలు ఉండటం లేదు. ఫ్లోర్ల వారీగా ఏర్పాటు చేస్తున్నప్పటికీ? ఇవి ఏ మాత్రం సరిపోలేని పరిస్థితులు ఉంటున్నాయి. ఫలితంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాలికలు చాలా సమస్యలను ఫేస్ చేస్తున్నారుచాలా ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత భవనాలు ఉండటం లేదు. అద్దెకు భవనాలు తీసుకుంటూ నడిపిస్తున్నారు. గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయి. కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ సర్టిఫికెట్ లు కూడా ఉండటం లేదు.ప్రైవేట్/ కార్పొరేట్ బడుల్లో భారీగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా డొనేషన్ పేరుతో రాబడుతున్నారు. దీనికి సంబంధించి ఏ ఒక్క కాగితం కూడా ఉండదు. కేవలం స్కూల్ ఫీజుకు మాత్రం రశీదులు ఇస్తున్నారు. చట్ట ప్రకారం? డొనేషన్ లు తీసుకోవటం నిషేధం. కానీ దాదాపు అన్ని ప్రైవేటు బడులు? డొనేషన్ల పేరుతో కోట్ల రూపాయలను వెనక్కి వేసుకుంటున్నాయి.ఓవైపు డొనేషన్లు.. మరోవైపు ఫీజులు వసూలు చేసుకుంటూనే? అందులో పని చేసే టీచర్లకు మాత్రం అంతంతే అన్నట్లు జీతాలను చెల్లిస్తున్నారు. బీఈడీ, పీజీలు చేసి నైపుణ్యం ఉన్న టీచర్లకు కూడా తక్కువ జీతాలే ఇస్తున్నారు. కొన్ని ప్రీ ప్రైమరీ స్కూళ్లలో 5 నుంచి 15 వేల జీతంతోనే పలువురు టీచర్లు పని చేస్తున్నారు. ప్రైమరీ, హై స్కూల్ కు భోదించే టీచర్లకు రూ. 15 నుంచి రూ. 30 వేల లోపే చెల్లిస్తున్నారు. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో పని చేసే టీచర్లకు మాత్రం? రూ. 30 వేలకు జీతం ఇస్తున్న పరిస్థితులు ఉన్నాయి.చాలా బడుల యాజమాన్యాలు సకాలంలోనే విద్యార్థులు నుంచి ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ టీచర్లకు మాత్రం సకాలంలో ఇవ్వటం లేదు. నెల పూర్తి అయిన వారం నుంచి పది రోజులలోపు చెల్లిస్తున్నారు. ప్రైవేటు బడుల్లో పని చేసే చాలా మంది టీచర్లకు పీఎఫ్, ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కూడా ఉండటం లేదు. కనీసం వీరి సమస్యల గురించి మాట్లాడే పరిస్థితి కనిపించటం లేదు. ఇక వేసవి సెలవులు వస్తే పూర్తిగా జీతాలు ఉండవు. ఈ టైంలో టీచర్ల చెప్పలేనన్నీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారు. మెయిన్ బ్రాంచ్ ఒక చోట ఉంటే?ఆ క్యాంపస్ కు అనుగుణంగా మరికొన్ని బడులు ఉంటున్నాయి. వీటిని ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్‌నేషనల్, ఫౌండేషన్ వంటి రకరకాల పేర్లతో నడిపిస్తున్నారు.ఒక్కో క్యాంపస్ లో ఒక్కో విధంగా ఫీజులను వసూలు చేస్తున్నారు. చట్టప్రకారం? ఇలాంటి తోక పేర్లతో పాఠశాలలను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ తమను ఆపేది ఎవరన్నట్టు? పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయి. పేరెంట్స్ కమిటీలు పేరుకే అన్న చందంగా మిగిలిపోతున్నాయి.ప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదు. ఫీజుల నియంత్రణ నుంచి బడుల్లో మౌలిక వసతులు, టీచర్ల నియాకం వరకు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. విద్యా సంవత్సరం ప్రారంభం దశలోనే తనిఖీలు కాకుండా? నిరంతరం జరిపేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రైవేటు బడులపై నిఘా వ్యవస్థ ఉండాలని? యథేచ్ఛగా ఫీజులు వసూలు చేసే బడులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రైవేటు బడుల్లో మౌలిక వసతుల కల్పనపై హిందుస్థాన్ టైమ్స్ తెలుగుతో ఉస్మానియా వర్సిటీ విద్యార్థి సంఘ నాయకుడు చటారి దశరథ్ మాట్లాడారు. ప్రైవేటు బడులు ఇష్టారాజ్యాంగా అధిక ఫీజులను వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. డొనేషన్లపై నిషేధం ఉన్నప్పటికీ?. భారీ స్థాయిలో తీసుకుంటున్నారని చెప్పారు. ప్రైవేటు బడుల ప్రాంగణంలో బుక్స్, స్టేషనరీ అమ్మవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ? చాలా బడులు ఈ తంతును కొనసాగిస్తున్నాయని తెలిపారు."హైదరాబాద్ నగరంలో ప్రైవేటు బడుల నిర్వహణ దారుణంగా ఉంటోంది. ఇరుకైన భవనాల్లో తరగతులు నిర్వహిస్తుండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస మౌలిక వసతులు కూడా కల్పించటం లేదు. టెట్ అర్హత సాధించిన వారినే టీచర్లుగా రిక్రూట్ చేసుకోవాలి. ఫలితంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది. ప్రైవేటు టీచర్లు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. వారికి పే స్కేల్ అమలు చేయాలి. ఆరోగ్య బీమా వంటి సౌకర్యం కల్పించాలి. నిబంధనలు పాటించని స్కూళ్ల అనుమతులను రద్దు చేయాలి. ఫీజుల దోపిడిని నియంత్రించేందుకు సమగ్రమైన చట్టం తీసుకురావాలి" అని దశరథ్ అభిప్రాయపడ్డారు.

# సాగులో టెక్నాలజీ

**అదిలాబాద్** ఒకప్పుడు దుక్కి దున్నాలన్నా, విత్తనాలు వేయాలన్నా, ఎరువులు చల్లాలన్నా, కలుపు తొలగించాలన్న ప్రతి పని ని రైతులు కూలీలు చేసుకునేవారు. లేదా ఒకరికొకరు పరస్పరం అవగాహనతో పనులు కానిచ్చేవారు. కానీ ప్రస్తుతం ట్రెండు మారింది. ప్రతి పనిని సమయం, డబ్బు వృథా చేయకుండా రైతులు వినూత్న రీతిలో వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ, యాంత్రికరణతో ముందుకు సాగుతున్నారు. రాను రాను హైటెక్ కాలంలో కూలీల కొరత కారణంగా సకాలంలో ఎరువులు, విత్తనాలు అలకడానికి యంత్రాలను ఉపయోగిస్తూ డబ్బును సమయాన్ని ఆదా చేసుకుంటున్నారు.

వానకాలం సాగు మొదలైంది. అడపాదడప వర్షాలు పడుతుండడంతో రైతులు పొలం బాట పడుతున్నారు. దుక్కి దున్నడం మొదలుకొని విత్తనాలు వేయడం, ఎరువులు వేయడం, కలుపులు తీయడం వరకు గతంలో కూలీలతో చేసే పనిని యంత్రాలతో చేస్తున్నారు. కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాల పైన దృష్టి సారిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో యాంత్రీకరణ క్రమక్రమంగా పెరుగుతోంది.

యాంత్రీకరణ లేక ముందు రైతులు ఎవరు ఎద్దులతో వారు అరకతోనే అన్ని రకాల విత్తనాలు వేసేవారు. ఎకరం పొలంలో విత్తనాలు నాటడానికి కనీసం ముగ్గురు నుంచి నలుగురు కూలీలు, అరక అవసరమయ్యేది. అయితే కూలి రేట్లు పెరగడంతో రైతులు యంత్రాలతో పనులు చేయిస్తున్నారు. ఒక్కో కూలీకి రోజుకు విత్తనాలు వేయడానికి రూ. 300 నుంచి రూ. 400, అరక మనిషికి రూ. 1000, ఎద్దులకు రోజుకు 3000 కిరాయి ఉంది. మొక్కజొన్న సాగుకు ఎకరానికి విత్తనాలు వేయడానికి రూ. 4,000 నుంచి రూ. 5,000 వరకు అవుతున్నాయి. అదేవిధంగా పసుపుకు రూ. 5000 నుంచి రూ. 7,000 వరకు అవుతున్నాయి. కానీ అదే ఎకరం మొక్కజొన్న విత్తనాలు ట్రాక్టర్ తో వేయడానికి రూ. 2000, పసుపు వేయడానికి రూ. 3500 ఖర్చు మాత్రమే అవుతున్నాయి. దీంతో సమయం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు కూడా సగానికి తగ్గుతున్నాయని రైతులు చెబుతున్నారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో మినహా మైదానంలో రైతులంతా ట్రాక్టర్లు డ్రోన్లు,తదితర యంత్రాలపైనే వ్యవసాయం చేస్తున్నారు. అన్ని రకాల విత్తనాలు యంత్రాలతోనే నాటుతున్నారు.పంట పొలాల్లో పురుగుల మందుల పిచికారి, ఎరువులు చల్లడం, విత్తనాలను వేయడం వంటి తదితర పనులకు రైతులు డ్రోన్లను వినియోగిస్తున్నారు.

సేద్యానికి కూలీల కొరత ప్రధాన సమస్యగా మారిన తరుణంలో దాన్ని అధిగమించేందుకు అన్నదాతలు డ్రోన్లు ఉపయోగిస్తున్నారు. అదిలాబాద్ జిల్లాలో కొందరు యువకులు వ్యవసాయంపై అవగాహన కోసం హైదరాబాదు లాంటి పట్టణ ప్రాంతాల్లో శిక్షణ పొంది డ్రోన్లు కొనుగోలు చేసుకుని ఆయా గ్రామాల్లో రైతులకు సేద్యం అందిస్తూ ఉపాధి పొందుతున్నారు.

రోజుల శిక్షణ తీసుకున్న అనంతరం ఐదు లక్షలతో డ్రోన్లు కొనుగోలు చేసి పంట పొలాల యజమానులకు సంప్రదించి పురుగు మందు పిచికారి కోసం కిరాయిలకు ఇస్తున్నారు. డ్రోన్ల ద్వారా సమయంతో పాటు పురుగుమందులు వృధా కాకుండా ఉంటాయని రైతు గంగారెడ్డి చెప్పారు

.చేతి పంపు ద్వారా పిచికారి చేస్తే ఎకరానికి అయ్యే ఖర్చులలో డ్రోన్ ద్వారా పిచికారి చేస్తే సుమారు రూ. 1000 ఆదా అవుతాయని, 20 నిమిషాలలో ఎకరం పొలానికి పురుగుమందు పిచికారి చేయవచ్చు అని అన్నారు. జామ, నిమ్మ, దానిమ్మ, మామిడి, మునగ తదితర ఎత్తయిన పంటలకు డ్రోన్లు చాలా ఉపయోగపడతాయని రైతులు చెబుతున్నారు.

## ఈవీఎంలు వద్దు పేపర్ బ్యాలెట్లు ముద్దు

ప్రపంచవ్యాప్తంగా దాదాపు అభివృద్ధి చెందిన ప్రతీ ప్రజాస్వామ్య దేశంలో నిర్వహించే ఎన్నికల పద్ధతుల్లో ఈవీఎంలు కాకుండా పేపర్ బ్యాలెట్లు ఉపయోగిస్తున్నారు. మన ప్రజాస్వామ్య నిజమైన స్ఫూర్తిని నిలబెట్టుకోవడంలో మనం కూడా అదే దిశగా పయనించాలి" అని జగన్ ట్వీట్ చేశారు. కాగా, ఈవీఎంలను హ్యాక్ చేయచ్చంటూ టెక్నాలజీ దిగ్గజం ఎలాన్ మస్క్ తాజాగా వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఈవీఎంలపై చర్చ జరుగుతున్న వేళ జగన్ చేసిన ఈ ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది.

## ఏటీసీలుగా ఐటీఐల అప్‌గ్రేడ్

అని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.రోబోలు సహా అత్యాధునిక యంత్రాలను తీసుకొచ్చి యువతకు శిక్షణ అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రయత్నంలో తోడ్పడేందుకు టాటా సంస్థ ముందుకొచ్చిందని వెల్లడించారు. 'రాష్ట్రం నలుమూలలా 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని త్వరలోనే చేపడతాం. ముఖ్యమంత్రిగా నేను ప్రత్యేకంగా దీనిపై దృష్టి సారిస్తా. ప్రతి నెలా సమీక్ష చేస్తా' అని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటీఐలన్నింటినీ ఆధునికీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందు కోసం రూ.2,324.21 కోట్లు ఖర్చు చేయనుంది. ఐటీఐలను అడ్వాన్స్‌డ్ అప్‌గ్రేడ్ ట్రైనింగ్ సెంటర్లుగా మార్చనున్నారు. ఇందుకోసం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదిరింది. ప్రాజెక్టు వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.307.96 కోట్లు భరిస్తుండగా టీటీఎల్ రూ. 2016.25 కోట్లు భరించనుంది. ఏటీసీల్లో శిక్షణ పొందిన యువతీ యువకులకు టీటీఎల్ ఉద్యోగాలు కల్పించనుంది.'ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతకు ఏటీసీల్లో శిక్షణ ఇస్తాం. ఏటీసీల్లో శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను నియమించాం. అధునాతన యంత్రాలు, సాంకేతికత ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏటా 15,860 మందికి 6 రకాల కోర్సుల్లో లాంగ్‌టర్మ్ కోచింగ్ లభించనుంది. అదేవిధంగా 31,200 మందికి 23 రకాల కోర్సుల్లో షార్ట్ టర్మ్ కోచింగ్ లభిస్తుంది' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## మోదీ సర్కార్ ఎప్పుడైనా కూలిపోవచ్చు

మనుగడ కోసం తీవ్రంగా ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నట్లు రాహుల్ గాంధీ అంచనా వేశారు. ఎన్డీఏ కూటమి బలహీనంగా ఉండటంతో ఏ చిన్న సమస్య తలెత్తినా అది నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని కూల్చేయవచ్చని సంచలనం సృష్టించే వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా లోక్‌సభ ఎన్నికల సమయంలోనే నరేంద్ర మోదీ చేసిన ప్రసంగాలను ఉద్దేశించి రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ, నరేంద్ర మోదీ విద్వేషాన్ని వ్యాప్తి చేసి వాటి ద్వారా ఎన్నికల్లో గెలిచి అధికారాన్ని పొంది ఉండవచ్చని అయితే ఈసారి ఆ ఆలోచనను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. ఎలాంటి వివక్ష లేని పరిస్థితులు ఉంటే విపక్ష ఇండియా కూటమి ఎలాంటి సందేహం లేకుండా ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను దక్కించుకుని ఉండేదని రాహుల్ గాంధీ చెప్పారు. తమ చేతులు కట్టేసిన పరిస్థితుల్లో కూడా ఇండియా కూటమి పోరాటం చేసిందని అలాంటి సమయాల్లో ప్రజలకు ఏం చేయాలో కచ్చితంగా తెలుసని అన్నారు. గత 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజార్టీ సాధించింది. కానీ ఈసారి మాత్రం 240 సీట్లు మాత్రమే సాధించి మెజార్టీ మార్కుకు దూరంగా ఆగిపోయింది. దాంతో ఎన్డీఏ కూటమిలోని ఇతర పార్టీలపై ఆధారపడక తప్పలేదు. మరోవైపు కాంగ్రెస్ గతంతో పోలిస్తే మెరుగైన ప్రదర్శన చేసి ఈసారి 99 సీట్లలో విజయం సాధించింది. ఇండియా కూటమి పార్టీలకు 230కి పైగా సీట్లు వచ్చాయి. ఈ క్రమంలోనే మోదీ ప్రభుత్వం కూలిపోతుందని రాహుల్ గాంధీ లాంటి వ్యక్తి వ్యాఖ్యలు చేయడం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది.

## జనసేనానికి అమరావతిలో నీరాజనం

తెలిపారు. చంద్రబాబు ఛాంబర్ లోకి వెళ్లిన పవన్ కళ్యాణ్ అక్కడ ఉన్న ఏపీ అధికారిక చిహ్నాన్ని చూపించి ఆ గుర్తుకు మీరు వన్నె తీసుకువచ్చారంటూ కొనియాడారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇరువురు కాసేపు భేటీ అయ్యారు. పవన్ కళ్యాణ్ చంద్రబాబు మధ్య రాష్ట్రంలో రాజకీయంగా, పాలనా పరంగా ఎదురు కానున్న సవాళ్ల గురించి చర్చ జరిగినట్లుగా తెలిసింది. పోలవరం ప్రాజెక్ట్ సందర్శన అక్కడి పరిస్థితుల్ని చంద్రబాబు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఏపీ పాలన పైన అనేక విషయాలను చర్చించారు. ప్రభుత్వ ఏర్పాటు అనంతరం చంద్రబాబు పవన్ కళ్యాణ్ భేటీ కావడం ఇదే మొదటిసారి. ఇక పవన్ కళ్యాణ్ చాంబర్ కి వచ్చిన పలువురు అధికారులు ఆయనను కలిశారు. పవన్ కళ్యాణ్ తనకు కేటాయించిన పంచాయతీరాజ్ శాఖ వ్యవహారాలపై ఆరా తీశారు. పవన్ కళ్యాణ్ తో పాటు సచివాలయానికి వచ్చిన వాళ్ళల్లో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు.

## ఏపీలో పలు పథకాల పేర్లు మార్చిన ప్రభుత్వం

వైఎస్సార్ కళ్యాణమస్తు పథకాన్ని చంద్రన్న పెళ్లికానుకగా మార్చారు, వైఎస్సార్ విద్యోన్నతి పథకం పేరును ఎన్టీఆర్ విద్యోన్నతిగా మార్పు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం పేరు సివిల్ సర్వీస్ పరీక్ష ప్రోత్సాహకాలుగా చంద్రబాబు ప్రభుత్వం మార్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనం

ల్యాబ్ ఛైర్మన్ రవి కుమార్ నివాసం, కార్యాలయంలో సిట్ అధికారులు సోదాలు చేశారు. బెంగళూరు, హైదరాబాద్ కార్యాలయాల్లోనూ సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో రవికుమార్ ఇంట్లో దాచిపెట్టిన హార్డ్ డిస్క్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. ప్రతిపక్ష నేతల ఇళ్లతో పాటు 3 జిల్లాల్లో ఇన్నోవేషన్ ల్యాబ్ తన కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసినట్టు అధికారులు గుర్తించారు. మినీ కంట్రోల్ రూంల ఏర్పాటు చేయటంలో రవి కుమార్ కీలకపాత్ర పోషించినట్టు తెలుస్తోంది. ప్రతిపక్ష నేతలతో పాటు ముఖ్య నాయకుల ఫోన్లు ట్యాపింగ్ చేయటంలో రవి కుమార్ కీలకపాత్ర పోషించినట్టు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీకి గత కొంతకాలంగా ఇన్నోవేషన్ ల్యాబ్ టెక్నికల్ సపోర్టు అందిస్తుండగా ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీతరావు రవి కుమార్ సహకారం తీసుకున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఇన్నోవేషన్ ల్యాబ్ ప్రతినిధుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు. దీంతో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. అయితే ఆ హార్డ్ డిస్కుల్లో ఎలాంటి సమాచారం ఉందన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్‌కు సమంబంధించి వివరాలు ఉన్నాయా లేదా ఫోన్ సంభాషణలు ఉన్నాయా అన్నది ఇప్పుడు ఉత్కంఠగా మారింది.

## ఆసుపత్రిలో గూడుపుఠాని

వెలుగులోకి వచ్చింది. మోసంపై వైద్యవిధాన పరిషత్‌కు సూపరింటెండెంట్ ఫిర్యాదు చేశారు. అయితే.. సదరు ఉద్యోగి నుంచి ఇప్పటికే రూ. 50 లక్షలు రికవరీ చేసినట్టు తెలుస్తోంది. నిధులు డ్రా చేయటంపై ఉన్నతాధికారుల విచారణ కొనసాగుతోంది.

## తప్పుల్ని సమర్థించుకునే ప్రయత్నంలో కేసీఆర్

తెలుసుకుంది. ఛత్తీస్ గఢ్ తో 2000 మెగావాట్లకు ఒప్పందం చేసుకుంటే 200 మెగావాట్లు కూడా రాలేదని కాంపిటేటివ్ బిడ్డింగ్ కు వెళ్లుంటే రేట్లు తగ్గేవని ఎంవోయూ ద్వారా ముందుకెళ్లారని ఇది అనుమానించదగ్గదేనని కోదండరాం కమిషన్‌కు తెలిపినట్లుగా తెలుస్తోంది. ఛత్తీస్ గఢ్ తో కరెంట్ కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లపై గతంలో అఫిడవిట్ వేశామని కోదండరాం మీడియాకు తెలిపారు. అందుకు సంబంధించిన ఆధారాలను కమిషన్ ముందు ఉంచామన్నారు. ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించాలన్నారు. అభివృద్ధి అంటే ఒకరిద్దరికి లాభం చేయడం కాదన్నారు. గత ప్రభుత్వం తొందరపాటు చర్యల వల్ల ట్రాన్స్‌కో, జెన్‌కోలకు రూ.81 వేల కోట్ల అప్పులు అయ్యాయన్నారు. గత ఏడాది వరదలు వస్తే భద్రాద్రి ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చిందన్నారు.భవిష్యత్తులో గోదావరి వద్ద నీటి మట్టం పెరిగితే భద్రాద్రి ప్లాంటును కాపాడుకోగలమా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వం నిర్ణయాల వల్ల సాధారణ ప్రజానీకానికి ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఆ తప్పిదాలపై క్రిమినల్ చర్యలకు వెనుకాడవద్దని సూచించారు. అందరూ కూడా చట్టం ప్రకారమే నడుచుకోవాలని స్పష్టం చేశారు. మరో వైపు పవర్ కమిషన్ విచారకు సంబంధించి కేసీఆర్ పంపిన లేఖపై పవర్ కమిషన్ చైర్మ సమీక్ష చేపట్టారు. భద్రాద్రి యాదాద్రి ధర్మల్ పవర్ ప్లాంట్ అంశాల్లోని కొన్ని ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారన్న కమిషన్ కేసీఆర్ చెప్పిన విషయాలను నిపుణుల కమిటీతో చర్చిస్తారు. వాస్తవాలపై బిహెచ్ఈఎల్ ప్రతినిధులని కూడా వివరాలు అడుగనున్న కమిషన్ చర్చ అనంతరం దాని అనుగుణంగానే తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఈ కమిషన్ తీరుపై కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నారు. విచారణ అర్హత లేదంటున్నారు. అయితే జస్టిస్ నరసింహారెడ్డి మాత్రం ఎవరి అభిప్రాయాలు వారు చెప్పే అవకాశం ఉందన్నారు.

## పీఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

చేయాలి. ఆధార్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత మీ ఫోన్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆ తర్వాత ఆధార్ అథంటికేషన్ ఓటీపీ వస్తుంది. ఓటీపీ నంబర్ ఎంటర్ చేయగానే మీ మీ ఇ కేవైసీ పూర్తి అవుతుంది. అయితే మీ ఆధార్ నంబర్ ఫోన్ నంబర్ తో లింక్ అయి ఉండాలి. పీఎం కిసాన్ యోజన డబ్బులు జమ అయ్యాయో కాలేదు కూడా తెలుసుకోవచ్చు. దాని కోసం పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్ కు వెళ్లాలి. వెబ్ సైట్ లో లబ్ధిదారుల లిస్ట్ ఉంటుంది. అలాగే కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు కూడా చేసుకోవచ్చు.

## హైదరాబాద్‌లో నీట్ రగడ

భావిస్తున్నామని, సీఎం స్పందించకపోతే వారి కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తామని గెల్లు శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

## కమ్మని కాపులే... సక్సెస్ ఫార్ములా

**రాజమండ్రి :** ఏపీలో ప్రభుత్వం కొలువుదీరింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా చంద్రబాబు సీఎం అయ్యారు. పవన్ డిప్యూటీ సీఎం హోదా దక్కించుకున్నారు. పవన్ కు ఇష్టమైన శాఖలను సైతం చంద్రబాబు కేటాయించారు. తనతో సమానంగా కార్యాలయాన్ని ఏర్పాటు చేయించారు. మిగతా మంత్రుల కంటే భిన్నంగా కాన్వాయ్ ని సిద్ధం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తనతో పాటు పవన్ కళ్యాణ్ చిత్రపటం ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. అయితే చంద్రబాబు వ్యవహార శైలి.. పవన్ నడుచుకుంటున్న తీరు చూస్తుంటే మాత్రం సుదీర్ఘ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది.రెండు బలమైన సామాజిక వర్గాలను కలపడంలో చంద్రబాబు, పవన్ సక్సెస్ అయ్యారు. ఒకే వరలో రెండు కత్తులు ఇమడవన్న సూత్రం ఒకటి ఉంది. సుదీర్ఘకాలం కాపు, కమ్మల మధ్య వైరం కొనసాగుతోంది. కాపులు రెడ్డి సామాజిక వర్గంతో సర్దుబాటు అయినా.. కమ్మ సామాజిక వర్గంతో మాత్రం ఆశించిన స్థాయిలో సర్దుబాటు కాలేరు. అందుకే ఆ రెండు సామాజిక వర్గాల మధ్య సయోధ్య కుదిర్చారు ఆ ఇద్దరు నేతలు. అక్కడే సక్సెస్ అయ్యారు కూడా. వీరిద్దరితో పోల్చుకుంటే జగన్ పాచికలు పారలేదు. ఎస్సీ, ఎస్టి, బిసి, మైనారిటీలను ఏకతాటి పైకి తీసుకొచ్చి మద్దతు తెలుపుతానని జగన్ భావించారు. కానీ వారిలో చీలిక వచ్చింది. జగన్ సొంత సామాజిక వర్గం రెడ్లు కూడా దూరమయ్యారు. దాని పర్యవసానమే వైసిపి ఘోర పరాజయం.2019 ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీలు ఏకపక్షంగా వైసీపీకి మద్దతు తెలిపారు. ఆపై రెడ్డి సామాజిక వర్గం సంపూర్ణ సహకారం తెలిపింది. అటు కాపులు సైతం మొగ్గు చూపారు. అందుకే 151 స్థానాల్లో వైసీపీ విజయం సాధించింది. అందుకే ప్రత్యేక వ్యూహంతో ఎన్నికల్లో ముందుకు సాగారు చంద్రబాబు, పవన్. ముందుగా కమ్మ, కాపు సామాజిక వర్గాల మధ్య సయోధ్యను కుదిర్చారు. తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల్లో చీలిక తెచ్చారు. రెడ్డి సామాజిక వర్గాన్ని ఆకర్షించే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నాలన్నీ వర్కౌట్ కావడంతో జగన్ అధికారానికి దూరమయ్యారు. టిడిపి కూటమి మంచి విజయాన్ని అందుకుంది.ఏపీలో కాంగ్రెస్ స్థానాన్ని భర్తీ చేసింది వైసిపి. ఇప్పుడు వైసీపీ స్థానాన్ని భర్తీ చేయడానికి జనసేన వ్యూహాలు రూపొందిస్తోంది. 2029 ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వచ్చి వైసీపీని నిర్వీర్యం చేయాలన్నది చంద్రబాబు ప్లాన్. పవన్ వ్యూహం కూడా అదే. అందుకే ఇప్పుడు డిప్యూటీ సీఎం పదవిలో పవన్ ను కూర్చోబెట్టారు. చంద్రబాబు తరువాత పవనే అన్నట్టు సంకేతాలు ఇస్తున్నారు. అందుకే లోకేష్ సైతం పక్కకు తప్పుకున్నారు. పవన్ కళ్యాణ్ కు పాదాభివందనం చేసి చంద్రబాబు తర్వాత ఆయనే అన్నట్టు సంకేతాలు ఇవ్వగలిగారు. తెలంగాణలో కెసిఆర్ పార్టీ స్థానంలో బిజెపి బలోపేతం అవుతోంది. ఇక్కడ కూడా జగన్ స్థానంలో పవన్ ను నిలపాలన్నదే చంద్రబాబు ప్లాన్. ఆర్థికంగా, సామాజికంగా, వయసుపరంగా జగన్ బలంగా ఉన్నారు. అందుకే జగన్ విషయంలో జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు, పవన్ భావిస్తున్నారు. అందుకే ఒక వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య ఇబ్బందులు కలగకుండా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. మొత్తానికైతే ఆ ఇద్దరి నేతల కాంబినేషన్ ప్రస్తుతానికి సూపర్ సక్సెస్.

## బిచాణా ఎత్తేసిన సలహార్రావులు

**గుంటూరు :** ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉండగా అన్ని విధాలుగా భ్రష్టు పట్టించి, వైసీపీ ఓటమిలో తమ వంతు పాత్ర పోషించిన సలహాదారులు ఎవరు ఇప్పుడు తాడేపల్లిలో కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది.లెక్కకు మిక్కిలిగా తిష్ట వేసిన సలహాదారులు ఐదేళ్లలో ప్రభుత్వానికి ఏమి సలహాలు ఇచ్చారో ఎవరికి తెలీదు కానీ వైసీపీ పరాజయం పాలైన వెంటనే పత్తా లేకుండా పోయారు. గత ఐదేళ్లలో ఉపాధి హామీ పథకంలో భాగంగా సొంత వారికి పెద్ద ఎత్తున సలహాదారుల పోస్టుల్ని వైసీపీ కట్టబెట్టింది. వారిలో చాలామంది నామమాత్రంగా సర్దుకుపోయినా నలుగురైదుగురు మాత్రం బాగా పెత్తనం చెలాయించారు.ప్రజా ప్రతనిధులు మొదలుకుని, మంత్రుల వరకు అంతా తమ చెప్పు చేతల్లో ఉండేలా సాగించుకున్నారు. మంత్రులు, సీనియర్ పొలిటిషియన్లైనా తాము చెప్పిందే చేయాలని, గీటు దాటితే అధినేత పేరుతో బెదిరింపులకు పాల్పడే వారు. ప్రెస్ మీట్‌లో తాము రాసిచ్చిన దానికంటే ఒక్క లైన్ కూడా అదనంగా మాట్లాడ్డానికి వీల్లేదని హుకుం జారీ చేసేవారు. ఎవరైనా స్వతంత్రంగా మాట్లాడారంటే వారి మీద లేనిపోనివి నూరిపోయడం పరిపాటిగా ఉండేది.ఇక ఐదేళ్లలో రెండు విడతల్లో దాదాపు 50మంది మంత్రి పదవుల్లో ఉన్నా వారిలో ఒక్కరి పేరును జనం గుర్తుంచుకోలేక పోవడానికి సుప్రీం మినిస్టర్ కారణమనే ఆరోపణలు ఉన్నాయి. ఏ మంత్రి ఏమి చేయాలన్న, ఏ శాఖలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలన్న సదరు సలహాదారుడికే బాధ్యత అప్పగించేవారు. ఫక్తు ప్రాంతీయ పార్టీగా వైసీపీని నడిపించి బొక్కబోర్లా పడ్డానికి సదరు సలహాదారుడే కారణమనే విమర?శలు ఉన్నాయి.అధికారంలో ఉండగా పార్టీ కోసం పనిచేసిన వారు, సాధారణ కార్యకర్తలు, అభిమానుల్ని పూర్తిగా దూరం చేసేసి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌కు మాత్రమే పరిమితం చేయడంలో కొందరు సలహాదారుల పాత్ర ఉంది. కాగితాలపై రాసిచ్చిన వాటిని మాత్రమే చదవడానికి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిని పరిమితం చేయగలిగారు. ఐదేళ్లలో మీడియాతో మాట్లాడకుండా, ప్రశ్నించే అవకాశమే ఎవరికి దక్కనివ్వకుండా చేయడంలో ఇలాంటి సలహాదారులే ప్రధాన పాత్ర పోషించారు.ఇక క్షేత్ర స్థాయిలో ఏమి జరుగుతుందో తెలియనివ్వకుండా అంతా బాగుందనే నివేదికలతో మరికొందరు నిండా ముంచినట్టు తాడేపల్లిలో ప్రచారం జరుగుతోంది. సర్వేలు, నివేదికల పేరిట కోట్లు కూడబెట్టకోవడం వెనుక కూడా కొందరు సలహాదారుల ప్రమేయం ఉంది.తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో అధికారాన్ని నిలబెట్టుకోవడం కూడా ముఠాలుగా జట్టుకట్టి జగన్‌ను నిండా ముంచేశారనే వాదనలు ఉన్నాయి. ప్రధానంగా ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా వీరు పనిచేశారనే విమర?శలు ఉన్నాయి. అధికార పార్టీ తరపున గత ఏడాదిన్నర కాలంలో సాగిన ప్రచారంలో కూడా సిఎంఓలో పనిచేసిన వ్యక్తులే బినామీ పేర్లతో సొమ్ము కూడబెట్టుకున్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం పార్టీ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది.ఏ రాష్ట్రంలో లేనంత పేలవమైన పబ్లిసిటీ, పిఆర్ వ్యవస్థను నడిపిన సిఎంఓగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిలిచిపోయింది. ఐదేళ్లలో రెండు మూడు తప్ప ప్రెస్ మీట్‌లు కూడా నిర్వహించలేని స్థితికి జగన్‌ను నెట్టేయడంలో అధికారులు, జగన్ నమ్ముకున్న వారు కీలక పాత్ర పోషించారు. ఇలాంటి సలహాదారుల్లో పలువురు ఇళ్లు కూడా ఖాళీ చేసి తాడేపల్లి నుంచి మాయం అయిపోయారు.ఇలా ఐదేళ్లుగా అందర్నీ దూరం చేసిన వారిలో చాలామంది అధికారం పోగానే కాగానే తాడేపల్లి నుంచి బిచాణా ఎత్తేశారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు బీరాలు పలికిన వారు కనీసం ఫోన్లకు కూడా అందుబాటులో లేకుండా పోయారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే మళ్లీ అధికారంలో వస్తామని వైసీపీ అధ్యక్షుడు జగన్ చెబుతున్నా, పార్టీ కోసం నిలబడేలా ఎందరిని మిగుల్చుకున్నారనే ప్రశ్న తలెత్తుతోంది.

## అతిగా వ్యవహరించి... చివరకు

### - సీఎస్ నుంచి పొన్నవోలు దాకా

**విజయవాడ :** జగన్ సర్కార్లో క్యాబినెట్ మంత్రులకు మించి ఒక పేరు బలంగా వినిపించేది. జాతీయస్థాయిలో సైతం ఆ పేరు మార్మోగింది. ఒక విధంగా చెప్పాలంటే ఆయన ఒక సెలబ్రిటీగా మారిపోయారు. ఇంతకీ ఆయన ఎవరో తెలుసా? పొన్నవోలు సుధాకర్ రెడ్డి. చంద్రబాబుపై మోపిన అవినీతి కేసుల్లో బలమైన వాదనలు వినిపించారు పొన్నవోలు. స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. దాదాపు 52 రోజుల పాటు ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. కిందిస్థాయి కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు బెయిల్ కోసం చంద్రబాబు ప్రయత్నాలను పొన్నవోలు సుధాకర్ రెడ్డి అడ్డుకున్నారు. చివరకు సుప్రీంకోర్టులో పేరు మోసిన లాయర్లను సైతం అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారి కంటే తానే గొప్ప న్యాయవాదిగా భావించుకున్నారు.అయితే ఆయన ఒక ప్రభుత్వ వకీలు మాత్రమే.ఇప్పుడు జగన్ అధికారానికి దూరం కావడంతో ఆయన ప్రభుత్వ మాజీ వకీలు అయ్యారు. టిడిపి శ్రేణులకు టార్గెట్ అవుతున్నారు.వైసీపీ హయాంలో ప్రభుత్వ పెద్దల అడుగులకు మడుగులొత్తిన అధికారులు ఉన్నారు. ఇప్పుడు వారంతా బాధపడుతున్నారు. హలో లక్ష్మణా అంటూ కాపాడే వారి కోసం ఎదురుచూస్తున్నారు. మాజీ సిఎస్ జవహర్ రెడ్డి నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఈవో ధర్మారెడ్డి వరకూ అందరిదీ ఒకే దారి. సీనియర్ ఐపీఎస్ అధికారుల గురించి ఎంత చెప్పినా తక్కువే. అతిగా వ్యవహరించి చట్టాన్ని తుంగలో తొక్కిన వారికి ఇప్పుడు కేసులు చుట్టుముట్టే అవకాశం ఉంది. కనీసం ప్రస్తుతం పాలకులకు తమ బాధను చెప్పే ఛాన్స్ కూడా లేకుండా పోయింది.అయితే అందరిదీ ఒక బాధ అంటే పొన్నవోలు సుధాకర్ రెడ్డి ది మరో బాధ. గత ప్రభుత్వంలో జగన్ చెప్పింది చేశారు. కానీ తాను చేసిన దానికంటే అతిగా ప్రవర్తించారు. వ్యాఖ్యలు చేశారు. కేసును వాదించడం తప్పులేదు కానీ.. ఆ కేసు గురించి దేశవ్యాప్తంగా మాట్లాడి.. తనకు తాను ఒక హీరోగా చూసుకున్నారు పొన్నవోలు.మొన్నటికి మొన్న లండన్ వెళ్లిన ఆయన వైసీపీ ఎన్నారై లతో సమావేశం అయ్యారు. జగన్ పరిస్థితిని తలుచుకుని ఏడ్చేశారు. ఎన్నికల ఫలితాల రాకమునుపే జగన్ కు ప్రమాదం ఉందని చెప్పడం ద్వారా ఓటమిని అంగీకరించారు. మనమంతా జగనన్నను కాపాడుకోవాలని కూడా రోదించారు. అయితే అదే పొన్నవోలు ఇప్పుడు డేంజర్ లో పడ్డారు. జగన్ కంటే ముందే టిడిపి బాధితుడిగా మారిపోయారు. ఆయనపై ఏకంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి పై టిడిపి నేత తోపూరి గంగాధర్ మంగళగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలు

**న్యూఢిల్లీ :** భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య.. పేర్లతో తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ చట్టాలు జులై 1 నుంచి అమల్లోకి రానున్నట్లు కేంద్ర మంత్రి అర్జున్ మేఘ్వాల్ ప్రకటించారు. కొత్త క్రిమినల్ చట్టాలను కేంద్రం పునరాలోచించడం లేదని ఈ సందర్భంగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పష్టం చేశారు. ఇండియన్ పీనల్ కోడ్ 1860, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 స్థానంలో జూలై 1 నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వస్తాయని ఆయన అన్నారు.కొత్త చట్టాలు దేశంలోని క్రిమినల్ న్యాయ వ్యవస్థకు అత్యంత కీలకం అని, నేర స్వభావాన్ని బట్టి సాధారణ నేరాల్లో పోలీస్ కస్టడీ 15 రోజుల నుంచి 90 రోజులకు శిక్ష పెరిగిందని ఆయన వివరించారు. 33 నేరాల్లో శిక్షను పెంచారు. 83 నేరాల్లో జరిమానా మొత్తాన్ని పెంచగా.. 23 నేరాల్లో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశ పెట్టారన్నారు. అలాగే భారతీయ న్యాయ సంహితలో కొత్తగా 20 నేరాల్ని చేర్చినట్లు ఆయన తెలిపారు. ఇందులో మొత్తం 358 సెక్షన్‌లు ఉంటాయన్నారు.కాగా భారతీయ నాగ్రిక్ సురక్ష సంహితలో 531 విభాగాలు, 177 నిబంధనలు, 9 సెక్షన్లు, 39 సబ్ సెక్షన్లు ఉంటాయి. భారతీయ సాక్ష్యాలో మొత్తం 14 సెక్షన్లు, 170 నిబంధనలు ఉంటాయి. ఈ చట్టాలను డిసెంబర్ 2023లో పార్లమెంట్ ఆమోదించిన సంగతి తెలిసిందే. అదే నెలలో రాష్ట్రపతి ఆమోదం పొందినప్పటికీ, కేంద్రం వాటి అమలును వాయిదా వేయడంతో అవి అమలులోకి రాలేదు. దేశంలోని నేర న్యాయ వ్యవస్థకు కీలకమైన ఈ 3 చట్టాలు జూలై 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తున్నట్లు కేంద్రం నోటిఫై చేసింది. మరోవైపు సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ ఈ చట్టాలను నిలుపుదల చేయాలని కోరుతూ న్యాయ మంత్రికి లేఖ రాశారు. కేంద్ర తీసుకొచ్చిన ఈ కొత్త చట్టాలపై పలువురు న్యాయవాదులు, విద్యావేత్తలు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## తెలంగాణ గవర్నర్‌గా కిరణ్ కుమార్ రెడ్డి...?

**హైదరాబాద్ :** ఈ ఎన్నికల్లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఓడిపోయారు. రాజంపేట పార్లమెంట్ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన ఆయన పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి చేతిలో 76 వేల ఓట్లతో ఓటమి చవిచూశారు. బిజెపి నుంచి ఆరుగురు పోటీ చేయగా.. ముగ్గురుకి ఓటమి ఎదురైంది. అందులో కిరణ్ కుమార్ రెడ్డి ఒకరు. అయితే రాజంపేట నియోజకవర్గం క్రిటికల్ అని తెలిసినా కిరణ్ రంగంలోకి దిగారు. అయితే ఆయన ఓడిపోయినా కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది. ఏపీలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. అటు సోదరుడు కిషోర్ ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఇటువంటి తరుణంలో కిరణ్ కుమార్ రెడ్డి సేవలను వేరే విధంగా వినియోగించుకోవాలని బిజెపితో పాటు చంద్రబాబు భావిస్తున్నారు.చిత్తూరు జిల్లాలో నల్లారి కుటుంబానికి ప్రత్యేక రాజకీయ నేపథ్యం. సుదీర్ఘకాలం ఆ కుటుంబం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగింది. తండ్రి వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చిన కిరణ్ పలుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెక్ చెప్పడంతో ఎప్పుడూ మంత్రి పదవి దక్కలేదు. రాజశేఖర్ రెడ్డి రెండోసారి అధికారంలోకి వచ్చిన తరుణంలో.. అనూహ్యంగా స్పీకర్ పదవి కిరణ్ కుమార్ రెడ్డికి వరించింది. 2010లో రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో రోశయ్య సీఎం అయ్యారు. కొద్ది రోజులకే ఆయనను మార్చి స్పీకర్ గా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ అవకాశం ఇచ్చింది. మూడేళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా కిరణ్ వ్యవహరించారు. ఉమ్మడి ఏపీకి ఆయనే చివరి సీఎం.రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీతో విభేదించారు కిరణ్ కుమార్ రెడ్డి. సమైక్యాంధ్ర పార్టీని స్థాపించారు. 2014ఎన్నికల్లో పోటీ చేశారు. ఒక్క స్థానాన్ని కూడా గెలవలేకపోయారు. అయితే ఓట్లు చీల్చి వైసిపి ఓటమికి కారణమయ్యారు. అక్కడ నుంచి పొలిటికల్ గా సైలెంట్ అయ్యారు. 2019 ఎన్నికల్లో సైతం కనిపించలేదు. కానీ ఈ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరారు. కానీ ఎక్కువ రోజులు అక్కడ ఇమడ లేకపోయారు. బిజెపి హై కమాండ్ పెద్దల పిలుపు మేరకు ఆ పార్టీలో చేరారు. ఏపీలో పొత్తుల్లో భాగంగా రాజంపేట ఎంపీ స్థానం నుంచి పోటీ చేశారు. వైసీపీ అభ్యర్థి మిధున్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. అయితే అటు కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావడం, ఇటు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విజయం సాధించడంతో కిరణ్ కు మంచి ఛాన్స్ ఇవ్వాలని కేంద్ర పెద్దలు భావిస్తున్నారు. కిరణ్ విషయంలో చంద్రబాబు సైతం సుముఖంగా ఉండడంతో ఆయన పేరును గవర్నర్ పోస్ట్ కు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి రాష్ట్రంపై కిరణ్ కు మంచి పట్టు ఉంది. ప్రస్తుతం తెలంగాణ గవర్నర్ గా ఉన్న తమిళ సై తిరిగి రాజకీయాల్లో ప్రవేశించారు. తమిళనాడు రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. తెలంగాణలో బిజెపి ఎనిమిది ఎంపీ సీట్లను గెలుచుకుంది. ఈ తరుణంలో రాష్ట్రంపై సమగ్ర అవగాహన ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి గవర్నర్ అయితే బిజెపికి తప్పకుండా ప్రయోజనం చేకూరుతుంది. అందుకే కిరణ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## వయానాడ్ నుంచి ప్రియాంక

**తిరువనంతపురం :** కాంగ్రెస్ పార్టీ కీలక నేత రాహుల్ గాంధీ గత లోక్ సభ ఎన్నికల్లో తాను గెలిచిన రెండు సీట్లలో ఒకదాన్ని వదులుకోవాల్సి ఉండగా.. కేరళలోని వయనాడ్ సీటును వదులుకుంటున్నట్లుగా ప్రకటించారు.

ఇకపై తాను ఉత్తర్ ప్రదేశ్ లోని రాయ్ బరేలీ ఎంపీగానే కొనసాగుతానని వెల్లడించారు. రాయ్ బరేలీ పార్లమెంటు నియోజకవర్గం గాంధీల ఫ్యామిలీకి తొలి నుంచి కంచుకోటగా ఉంటూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఖాళీ అవనున్న వయనాడ్ పార్లమెంటు నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగాల్సి ఉంది.

ఈ ఉప ఎన్నికలో ప్రియాకా గాంధీ వాద్రా పోటీ చేయనున్నట్లుగా కూడా కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. ఈ ఉప ఎన్నిక ద్వారానే ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి ప్రియాంకా గాంధీ అడుగు పెట్టబోతున్నారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కాస్త భావోద్వేగానికి గురయ్యారు. తన పోరాటానికి వయనాడ్ నియోజకవర్గ ప్రజలు ఎంతో మద్దతిచ్చారని గుర్తు చేసుకున్నారు. ఆ స్థానాన్ని వదులుకుంటున్నందుకు తాను ఎంతో మదనపడ్డానని అన్నారు. అక్కడి ప్రజలతో తన బంధం కొనసాగుతూనే ఉంటుందని.. తాను ఎప్పుడూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడే ఉంటానని అన్నారు. తన సోదరి ప్రియాంక గాంధీ వయనాడ్ నుంచి పోటీ చేయబోతుందని.. ఆమె ఉత్తమ ప్రతినిధి కాబోతుందని నమ్ముతున్నట్లు రాహుల్ గాంధీ మాట్లాడారు. ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. తాను మహిళ అయినప్పటికీ వయనాడ్ నుంచి అక్కడి ప్రజల కోసం పోరాడగలనని అన్నారు. రాహుల్ గాంధీ అక్కడ లేరనే భావనను వయనాడ్ ప్రజలకు కలగనివ్వబోనని ప్రియాంక గాంధీ అన్నారు

## అంబర్పేట తిలక్ నగర్‌లో ప్రైవేట్ స్కూల్ వ్యాన్ బీభత్సం

### - రెండు దుకాణాలు ధ్వంసం


**హైదరాబాద్** స్కూల్ వ్యాన్ దూసుకెళ్లడంతో వెల్డింగ్ షాప్, టీ స్టాల్స్ సామాగ్రి ధ్వంసం అయింది.ఘటన అంబర్ పేట తిలక్ నగర్ లో జరిగింది. స్కూల్ విద్యార్థులకు ఎక్కించుకోవడానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. సంఘటన జరిగిన సమయంలో వ్యాన్లో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ మితిమీరిన వేగం, నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపణ. దీంతో ట్రాఫిక్ భారీగా స్తంభించి పోయింది. డ్రైవర్ ను నల్లకుంట పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# ఫేక్ అకౌంట్లతో జాగ్రత్త

## హెచ్చరించిన జాన్వీ కపూర్

బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫొటోలు, సినిమాల విశేషాలు పంచుకుంటారు. తాజాగా ఆమె పేరుతో ఉన్న ఓ ఎక్స్ అకౌంట్‌లో అసభ్యకరమైన పోస్ట్‌లు దర్శనమిచ్చాయి. దీంతో ఈ ఖాతాలపై టీమ్ క్లారిటీ ఇచ్చింది. 'డిజిటల్ ప్రపంచంలో ఎవరి పేరుతోనైనా అకౌంట్ క్రియేట్ చేయడం సులభంగా మారింది. జాన్వీకపూర్‌కు అధికారిక ఎక్స్ (ట్విటర్) ఖాతా లేదని మరోసారి స్పష్టం చేస్తున్నాం. దయచేసి ఈ ఫేక్ అకౌంట్‌లను ప్రోత్సహించకండి. వాటిని ఫాలో కావొద్దు. వీటిలో పోస్ట్ చేసే సమాచారాన్ని నమ్మొద్దు. మీ అందరి సహకారానికి ధన్యవాదాలు' అని అప్రమత్తంగా ఉండాలని టీమ్ కోరింది. ఆమె పేరుతో ఎక్స్‌లో ఉన్న నకిలీ ఖాతాల వివరాలను పేర్కొంది. జాన్వీ ఫ్యాన్స్‌తో టచ్‌లో ఉండడం కోసం కేవలం ఇన్‌స్టానే వాడతారని టీమ్ పేర్కొంది. ప్రస్తుతం ఈ బ్యూటీకి ఇన్‌స్టాలో 24 మిలియన్ల మందికి పైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఇటీవల 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' ప్రమోషన్స్‌లో జాన్వీ మాట్లాడుతూ.. సోషల్ మీడియా అంటే తనకు భయమని తెలిపారు. ప్రముఖ సోషల్ మీడియా వెబ్‌సైట్ రెడిట్ ను తనకంటే తన చెల్లి ఖుషీనే ఎక్కువగా వాడుతుందని చెప్పారు. ఇందులో విశేషాలు చెల్లిని అడిగి తెలుసుకుంటానని ఆమె వెల్లడించారు. ఇటీవలే ఈ చిత్రంతో విజయాన్ని అందుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం తెలుగులో రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. ఎన్టీఆర్, రామ్‌చరణ్ సరసన నటిస్తున్నారు.




# దేవరలో ఆసక్తికర యాక్షన్ సీన్స్

'దేవర'గా థియేటర్లలో యాక్షన్ హంగామా చూపించనున్నారు ఎన్టీఆర్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని కొరటాల శివ తెరకెక్కిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జాన్వీ కపూర్ కథానాయిక. సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికర అప్‌డేట్‌ను ఛాయాగ్రాహకుడు రత్నవేలు సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకున్నారు. ఎన్టీఆర్, సైఫ్‌లపై గోవా అడవుల్లో ఓ ఆసక్తికర యాక్షన్ సీక్వెన్స్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. దీనికి స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్స్ నేతృత్వం వహించారు. భారీ వర్షాలతో ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ తారక్, సైఫ్‌లతో పాటు మిగిలిన చిత్ర బృందం సహకారంతో ÷ట్‌ను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం తదుపరి షెడ్యూల్ థాయ్‌లాండ్‌లోని క్రాబీ దీవుల్లో ప్రారంభించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా అక్కడ ఎన్టీఆర్, జాన్వీలపై ఓ రొమాంటిక్ గీతాన్ని చిత్రీకరించనున్నారు. దీనికోసం వాళ్లిద్దరూ ఇప్పటికే అక్కడికి పయనమయ్యారు.

మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. తొలి భాగం 'దేవర: పార్ట్ 1' పేరుతో సెప్టెంబరు 27న విడుదల కానుంది. దీనికి అనిరుధ్ సంగీతమందిస్తున్నారు.

# మిస్టర్ బచ్చన్‌గా అలరించనున్న రవితేజ

'మిస్టర్ బచ్చన్'గా సినీప్రియుల్ని పలకరించనున్నారు రవితేజ. ఆయన హీరోగా నటిస్తున్న ఈ సినిమాని హరీశ్ శంకర్ తెరకెక్కిస్తున్నారు. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. జగపతిబాబు ప్రతినాయక పాత్ర పోషిస్తున్నారు. సోమవారం ఈ చిత్రం నుంచి షో రీల్ పేరుతో ఓ వీడియో గ్లింప్స్ విడుదల చేశారు. దాదాపు నిమిషం నిడివి ఉన్న ఈ ప్రచార చిత్రంలో ఒక్క డైలాగ్ లేకున్నా.. రవితేజ ఆద్యంతం మాస్ యాక్షన్ హంగామాతో అలరించారు. ఆయన ఇందులో నిజాయతీ గల ఆదాయపన్ను అధికారిగా కనిపించనున్నట్లు అర్థమవుతోంది. తను ఓ రాజకీయ నాయకుడి ఇంటికి రైడ్‌కు వెళ్లాక ఏం జరిగిందనే ఆసక్తికర అంశంతో ఈ సినిమా రూపొందించినట్లు తెలుస్తోంది. ఆఖర్లో అమితాబ్ కటౌట్ ముందు ఆయన్ని అనుకరిస్తూ రవితేజ కనిపించిన తీరు ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు ముగింపు దశలో ఉన్నాయి. త్వరలోనే విడుదల తేదీ ప్రకటించనున్నారు. ఈ సినిమాకి సంగీతం: మిక్కీ జె.మేయర్, ఛాయాగ్రహణం: అయనంక బోస్.



# పారితోషికంలో తగ్గేదే లేదంటున్న ఫాజిల్




మలయాళం సూపర్ స్టార్ ఫహాద్ ఫాజిల్ 'పుష్ప 2' లో ఒక కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకి ముందు 'పుష్ప' లో ఫహాద్ ఫాజిల్ కనిపించారు, ఇప్పుడు ఈ సీక్వెల్ లో అతని పాత్ర నిడివి ఇంకా ఎక్కువ ఉంటుంది అన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఆగస్టు 15 న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు డిసెంబర్ 6 కి వాయిదా పడింది. అయితే ఇంత దూరం వాయిదా పడటంతో అయితే ఇంత దూరం వాయిదా పడటంతో అల్లు అర్జున్ అభిమానులు కొంచెం అసంతృప్తిగా ఉన్నట్టు తెలిసింది. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇక ఈ సినిమాలో ఫహాద్ ఫాజిల్ విషయానికి వస్తే అతను మలయాళంలో చేసిన సినిమా 'ఆవేశం' చాలా పెద్ద విజ్జయం సాధించటమే కాకుండా, వంద కోట్ల క్లబ్బులోకి చేరింది కూడా. మలయాళం పరిశ్రమలో ఫహాద్ ఫాజిల్ ఇప్పుడు పెద్ద సూపర్ స్టార్ అయిపోయారు. మరి అటువంటి సూపర్ స్టార్ తెలుగు సినిమా 'పుష్ప 2' కి తీసుకుంటున్న పారితోషికం ఎంతో తెలిస్తే షాకవుతారు. ఫహాద్ ఫాజిల్ ఈ సినిమా కోసం రోజువారీ పారితోషికం తీసుకుంటారని తెలుస్తోంది. అతను రోజుకి రూ.12.50 లక్షలు పారితోషికం తీసుకుంటారని సమాచారం. ఈ షెడ్యూల్ లో సుమారు నెల రోజులపాటు తన తేదీలను ఈ సినిమా కోసం కేటాయించారు ఫహాద్ ఫాజిల్. ఇంతకు ముందు కూడా చాలా రోజులు ఈ సినిమా కోసం కేటాయించారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ సినిమా చిత్రీకరణ జరుగుతోంది, కానీ ఇంకా పూర్తి కాలేదు. అయితే ఇక్కడే ఇంకొక ట్విస్టు కూడా వుంది. ఫహాద్ ఫాజిల్ ఈ సినిమాకి కేటాయించిన తేదీలలో ఒకవేళ చిత్రీకరణ ఎటువంటి పరిస్థితుల్లో అతనితో చెయ్యకపోయినా, చిత్రీకరణ ఆగిపోయినా ఫహాద్ ఫాజిల్ కి పారితోషికం ముట్ట చెప్పాల్సిందే. అదే తెలుగు క్యారెక్టర్ నటులైతే, ఒకవేళ చిత్రీకరణ కాన్సుల్ అయితే ఆరోజు పారితోషికం ఇవ్వరు, కానీ ఫహాద్ ఫాజిల్ కి అలా కాదు, అతనికి ఇవ్వాల్సిందే. అదీ అతని డిమాండ్.చాలాసార్లు అతను ఇచ్చిన తేదీల్లో చిత్రీకరణ జరగని సంఘటనలు కూడా వున్నాయి, అయినా కూడా అతనికి పారితోషికం చెల్లించారు. తెలుగు ఫిల్మ్ మేకర్స్ కి తెలుగు క్యారెక్టర్ నటులంటే అంత చిన్నచూపు, పరభాషా నటులంటే వారు పెట్టిన షరతులు అన్నిటికీ తలవొగ్గి మరీ తీసుకుంటారు.



# కుటుంబకథా చిత్రాలే ఇష్టం: కియారా

కుటుంబంతో కలిసి చూసే సినిమాల్లో నటించడమే నా లక్ష్యం అని అంటోంది బాలీవుడ్ భామ కియారా అద్వాణీ. 'ఫగ్లీ'తో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టిన ఈ అందాల తార.. తన నటనతో తెలుగు ప్రేక్షకులనూ మెప్పించింది.

త్వరలో 'గేమ్‌ఛేంజర్'తో రావడానికి సిద్ధమవుతున్న కియార.. హిందీ పరిశ్రమలో పదేళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా తన అనుభవాలను పంచుకుంటూ ఇన్‌స్టా వేదికగా ఓ పోస్ట్ పెట్టింది. 'నటిగా ఎదగాలనే లక్ష్యంతో నాకు 21ఏళ్లు ఉన్నప్పుడు సినీ కెరీర్‌ను ప్రారంభించాను.

అప్పుడు నేనేం చేస్తున్నానో.. ప్రేక్షకులకు ఎలా దగ్గరవ్వాలో కూడా తెలియదు. ఎలాంటి సినిమాలు ఎంచుకోవాలో అవగాహన లేదు. కానీ నా పదేళ్ల ప్రయాణంలో జీవితంలో ఎలా పైకి ఎదగాలో నేర్చుకున్నాను. పాత్రలు, కథల ఎంపికలో మార్పులు చేస్తూ.. కుటుంబంతో కలిసి చూసేలా సినిమాలు తీయాలని నిర్ణయించు కున్నాను.

ఇప్పుడిదే నా లక్ష్యం. ఈ ప్రయాణంలో ఎన్నో మరువలేని జ్ఞాపకాలను పోగుచేసుకున్నాను. ఇప్పటికీ రోజూ కొత్తగానే అనిపిస్తుంటుంది. ప్రేమ, కలలు, చిరునవ్వులు, కన్నీళ్లు.. ఇలా ఎన్నో అనుభవాలను ఎదుర్కొన్నాను. నా లక్ష్యాన్ని సాధించడానికి సహకరించిన దర్శకులకు, సహనటులకు, అభిమానులకు కృతజ్ఞతలు' అని చెప్పుకొచ్చింది కియార.

# అక్రమ నిర్మాణాలకు అండ ఎవరు..?

- అక్రమ నిర్మాణాల కథనాలపై అధికారుల స్పందన ఏది..? - చైన్ మెన్ల అవినీతి అంతా ఇంతా కాదయా
- స్పెషల్ టాస్క్ ఫోర్స్ పేరుతో అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులు
- రంగులు వేసిన తర్వాత నోటీసులు ఇచ్చే వింత విధానం - నార్త్ జోన్ పరిధిలో అస్తవ్యస్తంగా మారిన పరిపాలన


ప్రజాప్రశ్న
అక్రమ నిర్మాణాలపై ఎందుకింత మోజు..?




ప్రజాప్రశ్న
లంచాలకే పరిమితమైన చైన్‌మెన్‌లు


ప్రజాప్రశ్న
పాత భవనంపై అదనపు అంతస్తులు
- సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు

**సీతాఫలమండి (ప్రశ్న న్యూస్)** నార్త్ జోన్ పరిధిలో పాలన అస్తవ్యస్తంగా మారింది. అవినీతి అక్రమాలపై ఒక అధికారి ఫోటోతో పత్రికలో కథనం వస్తే అది ఎంతో సిగ్గుచేటు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారులు మాత్రం తమ పేరు ఉచితంగా పబ్లిసిటీ అవుతుందని ఆనందంతో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం మరిచారా.? అన్న అనుమానాలు ఎక్కువవుతున్నాయి. సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యంతో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అధికారులకు అనుసైతుల్లోనే ఈ తతంగం అంతా జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరతనట్లు వ్యవహరిస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన అధికారులు స్పెషల్ టాస్క్ ఫోర్స్ పేరుతో కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు నోటీసులు జారీ చేయడంలో పూర్తి నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన బుట్ట దాకలుగా మారుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ప్రజాప్రశ్న
అక్రమ నిర్మాణాలపై జెడ్ సి స్పందన ఏది.?

## నిర్మాణం తర్వాత నోటీసులా..?

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికార విధుల నిర్వహణ వింత వింతగా ఉంది. అక్రమ నిర్మాణం జరుగుతుంటే అక్రమ నిర్మాణంను గుర్తించి అప్పుడే నోటీసులు ఇవ్వాలి.

కానీ అధికారులు అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి లక్షల్లో లంచాలు తీసుకొని కేవలం ఒక నోటీసు జారీ చేసి మౌనంగా ఉంటున్నారు. ఎవరైనా ప్రజలు ఫిర్యాదు చేస్తే లేదా పత్రికల్లో కథనాలు వస్తే అప్పుడు రెండవ నోటీసు జారీ చేస్తున్నారు లేదంటే నోటీసులు పక్కన పెట్టి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇచ్చిన నోటీసులను కూడా రికార్డులలో రాయకుండా అసలు నోటీసులు ఇస్తున్నారో లేదో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.
నోటీసులు కూడా ఇవ్వకుండా ఎన్ని నోటీసులు ఇచ్చారో మీడియాకు తెలపకుండా గుట్టు చప్పుడు కాకుండా తమ విధులు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. బిల్డింగ్ పూర్తి అయిన తర్వాత రంగులు వేసిన తర్వాత నోటీసులు ఇవ్వడం అంటే అధికారులు ఎంత స్థాయిలో అమ్ముడుపోతున్నారో ఉన్నతాధికారులకే తెలియాలి. ఉన్నత అధికారుల కను సైగల్లోనే ఈ అక్రమ నిర్మాణాల దందా సాగుతుందన్న ఆరోపణలు ఉన్నాయి.

## అక్రమ నిర్మాణాలు
### అన్ని చైన్ మెన్ల కనుసైగల్లోనే..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్లు ఆడింది ఆట పాడింది పాట, బేగంపేట సర్కిల్ పరిధిలో అదే పరిస్థితి సికింద్రాబాద్ లో మాత్రం మరి వింతగా మారింది.

మామూలళ్లు తీసుకున్న చైన్ మెన్ లు పత్రికలో వచ్చిన భవనాలను కేవలం నామమాత్రంగా ఒకటి రెండు ఇటుకలు కూల్చివేసి చేతులు దులుపుకుంటున్నారు.

దానితో అక్రమ నిర్మాణదారుడు మరుసటి రోజునుండే నిర్మాణ పనులు చేస్తున్నారు. ఒకసారి కూల్చివేసిన భవనమును నిర్మాణ పనులు చేయకూడదు.
అయితే అధికారులకు టౌన్ ప్లానింగ్ చైన్ మెన్ లకు లంచాలు ఇచ్చి మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## నాగయ్య ఇదేందయ్యా అక్రమాల జోరు..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ నాగయ్య వ్యవహార శైలి వింతగా ఉంటుంది. ఆయన మాటలలో ఉన్నంత నీతి నిజాయితీ చేతుల్లో ఎక్కడా కనిపించదు. కనీసం నోటీసులు కూడా ఇవ్వరు. పత్రికా విలేకరులు వివరాలు అడుగుతే మీరు ఏం రాసుకుంటారో రాసుకోండి నాకేం సంబంధం లేదు ఏదైనా అయితే మా సెక్షన్ ఆఫీసర్, మా ఏసీపీకి సమస్య నాకేంది అంటూ ఉన్నత అధికారుల పేరు చెప్పి చేతులు దులిపేసుకుంటారు. కానీ వాస్తవంగా నిర్మాణ పనులను ప్రతిరోజు పర్యవేక్షించవలసిన చైన్ మెన్ లు ఎప్పుడో వాళ్ళ కు నచ్చిన సమయానికి డ్యూటీకి రావడం వాళ్లకు ఇష్టం వచ్చినప్పుడు ఇంటికి పోవడం జరుగుతుందని అడిగే నాధుడే లేదు జిహెచ్ఎంసి పరిధిలో చైన్ మేన్ ల అందరిదీ ఇదే పరిస్థితి. మరి వాళ్ళ సంపాదన అంతా ఇంతా కాదు ఒక్కొక్క రోజు లక్షలలో ఉంటుంది అనడంలో అతిశయోక్తి లేదు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో చైన్ మెన్ లు వింత వింతగా ప్రవర్తిస్తున్నారు. ఏదైనా వివరాలు అడుగుతే మాకు తెలియదు అంటారు అసలు బాధ్యత ఉన్నట్లే వ్యవహరించారు ఏదో ప్రైవేటు ఉద్యోగం అన్నట్లు వ్యవహరిస్తారు జీతాలు మాత్రం లక్షలలో తీసుకుంటారు పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించేది వీళ్లే అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇక చైన్ మెన్ చంద్రశేఖర్ అక్రమ నిర్మాణాలను తూతూ మంత్రంగా కూల్చివేయడం జరుగుతుందని ఈయన పరిధిలో చాలా అపార్ట్మెంట్లు అక్రమ మార్గంలో నిర్మాణ కొనసాగుతున్నాయి. అయితే ఒకసారి కూల్చివేసిన తర్వాత అపార్ట్మెంట్ తిరిగి మరుసటి రోజు నుండే నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఈ విషయం చైన్ మెన్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకు వెళ్తే ఆల్రెడీ కూల్చి వేసాను కదా మళ్లీ ఎందుకు కూల్చాలి అంటూ తిరిగి ప్రశ్నలు విలేకరులకే వేయడం ఆయన నైజాం విశేషమేమిటంటే కూల్చివేసిన నిర్మాణాలు ఆయన కళ్ళముంగటనే నిర్మాణం జరుగుతుంటే ఆయన పట్టించుకోకపోవడం వింతనా లేక ఆర్థిక లావాదేవీల ఆయనకే తెలియాలి. ఒక్కసారి కూల్చిన నిర్మాణం తిరిగి నిర్మించకూడదన్న సంగతి తిరిగి ఎన్ని సార్లు అయినా కూల్చివేయవచ్చన్న సంగతి ఆయనకు తెలుసు కానీ మామూళ్ల ముందు ఏ రూల్స్ పనిచేయవని వీళ్ళ విధుల నిర్వహణ నిరూపిస్తుంది.

## బీరేస్తూ పని చేస్తున్న
# ఆర్టీవో ఉద్యోగి

### - పనిచేస్తున్న ఆఫీసునే బార్ గా మార్చిన వైనం



**వరంగల్ (ప్రశ్న న్యూస్)** ప్రభుత్వ కార్యాలయాలంటే నిత్యం రద్దీగా ఉంటాయి. అందులోనూ రవాణా శాఖ కార్యాలయాలంటే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేదు. పొద్దుపొడవగానే జనాలు వాహనాలు పట్టుకుని వస్తూనే ఉంటారు. దీంతో అధికారులు బిజీ బిజీగా గడుపుతుంటారు. పని భారం ఎక్కువైతే మధ్యలో రిలాక్స్ అయ్యేందుకు టీ, కాఫీలో లేదా వేడెక్కిన బుర్రను చల్లబర్చుకునేందుకు కూల్ డ్రింకో తాగేందుకు అలా బయటికి వస్తుంటారు. లేదా కూర్చున్న దగ్గరికే తెప్పించుకుంటారు. కానీ ఇక్కడో అధికారి మాత్రం టీ, కాఫీ, కూల్ డ్రింకులకు బదులుగా ఏకంగా చిల్డ్ బీర్ తెప్పించుకున్నాడు. ఎంచక్కా కూర్చున్న చోటే సిప్పేస్తూ డ్యూటీ చేస్తున్నాడు. ఇందుకు సంబంధించిన ఫొటో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుండటంతో ఇది కాస్త చర్చనీయాంశంగా మారింది. మహబూబాబాద్ రవాణా కార్యాలయంలో ఈ సన్నివేశం కనిపించింది. ఆఫీసులో జనాలు లేరో చేసేందుకు పనే లేదో కానీ డ్యూటీలో ఉండగానే దర్జాగా ఆఫీసులో కూర్చొని టేబుల్ మీద బీర్ బాటిల్ పెట్టుకుని కనిపించాడు. ఆ అధికారి వ్యవహారాన్ని అక్కడే ఉన్న వాళ్లు ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టగా ఈ విషయం బయటికి వచ్చింది. మందు తాగి వాహనాలు నడుపొద్దని జనాలకు చెప్పాల్సిన రవాణా శాఖ అధికారి ఆఫీసులోనే బీరేస్తూ డ్యూటీ చేయటంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఒకవేళ ప్రత్యేక సందర్భమేదైనా ఉందనుకున్నా కూల్ డ్రింక్స్, స్వీట్స్, ఇంకా అంటే బిర్యానీలో తెప్పించుకుంటారు కానీ ఏకంగా బీర్లు తెప్పించుకుని తాగటమనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయితే ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవ్వగా నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఆఫీసులో ఇదేం పని అని కొందరు మండిపడుతుంటే ఏం సుఖం వచ్చింది సారూ ఏం డెడికేషన్ గురూ అంటూ సెటైర్లు వేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి సదరు అధికారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మరికొందరు డిమాండ్ చేస్తున్నారు.అయితే ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రాంతీయ ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే ఉద్యోగుల తీరు ఆడిందే ఆట పాడిందే పాటగా తయారైందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏం చేసినా చెల్లుతుందన్నట్టుగా కొందరు ఉద్యోగులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేస్తున్నారు. మరి ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది.

## ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం

### - రూ.133.50 కోట్లు విడుదలకు సమ్మతి
### - వ్యవసాయశ్శాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ,వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. 2023-24 సం.కి గాను 59,261 ఎకరాలు కొత్తగా ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగింది. 2023-24 సం.కి గాను ఆయిల్ పామ్ సాగు పథకం కింద, కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. దీనికి రూ.53.40 కోట్ల రాష్ట్ర వాటా కలుపుకుని మొత్తం రూ.133.50 కోట్లు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తంలో 2023-24 సం.లో కేవలం రూ.32.72 కోట్లు మాత్రమే విడుదల చేయగా, వివిధ కారణాల చేత రూ.100.76 కోట్లు పెండింగ్ లో పెట్టడం జరిగింది. దీని వలన ఉద్యాన శాఖ, రైతులకు మరియు ఆయిల్ పామ్/ డ్రిప్ కంపెనీలకు, సకాలంలో బకాయిలు విడుదల చేయడం వీలుపడలేదు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రి చొరవతో, ముఖ్యమంత్రి రేవంత్ దృష్టిలోకి ఆయిల్ పామ్ రైతుల మరియు కంపెనీల ఇబ్బందులను తీసుకురాగ, పెండింగ్ లో వున్న రూ.100.76 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ మొత్తాన్ని 2-3 రోజులలో ఆయిల్ పామ్ తోటల నిర్వహణ, అంతర పంటల సాగుకు సంబందించిన రాయితీలను, రైతుల ఖాతాలలో జమ చేయుటకు ఉద్యానశాఖ చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.ఇదే విధంగా, 2022-23 సం. నుండి విడుదల కావలసివున్న సూక్ష్మ సేద్యానికి సంబందించి, రూ.55.36 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని అయిల్ పామ్, ఇతర పంటలలో డ్రిప్ పరికరాలను రైతు పంట పొలంలో అమర్చిన సూక్ష్మ సేద్య కంపనీలకు పెండింగ్ లో ఊన్న బకాయిలుగాను విడుదల చేయడం జరిగింది. బకాయిలు విడుదలైనందువలన 2024-25 సంవత్సరానికి గాను నిర్ధేశిరచిన లక్ష్యాన్ని చేరుకొనేవిధంగా రైతులను ఆయిల్ పామ్ చేపట్టుటకు ప్రొత్సహించవలసిందిగా ఉద్యాన అధికారులను మంత్రి ఆదేశించడం జరిగింది.

# స్కీముల పేరిట భారీ స్కాములు




- హైదరాబాదులో జోరుగా మల్టీ లెవెల్ మార్కెటింగ్ దందాలు - బంపర్ బహుమతులంటూ బురిడీ - ఉచితంగా స్కూటీలు ఇస్తాం అంటూ టోకరా
- షోరూమ్ పెడితే 50 వేల కమిషన్ ఇస్తాం అంటూ మోసం - చాప కింద నీరులా కోట్ల రూపాయలు దండుకుంటున్న ఘరానా మోసగాళ్లు
- లక్ష రూపాయల వాహనం ఉచితంగా ఇస్తున్నామంటూ ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్న ముఠాలు
- ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరుని వాడుకొని ప్రజలను బురిడీ కొట్టిస్తున్న సంస్థలు
- మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు - గ్రేటర్ హైదరాబాద్ నగరంలో యదేచ్ఛగా భారీ స్కీములు పట్టించుకోని అధికారులు



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** ఈజీ గా డబ్బులు సంపాదించాలని అమాయక ప్రజలను మోసం చేస్తున్న సంఘటనలు రోజు రోజు కు పెరిగి పోతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో రాకెట్ లా దూసుకుపోతున్న ఈరోజుల్లో కూడా తొందరగా డబ్బు సంపాదించవచ్చని అడ్డదారులు తొక్కుతున్నవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. బైకులు మార్కెట్ రేట్ కంటే తక్కువకే ధరకే ఇస్తామంటూ ఆఫర్లు పేరుతో అమాయక ప్రజలను టార్గెట్‌గా చేసుకుని వీరు రెచ్చిపోతున్నారు. మాయమాటలు చెప్పి, గిఫ్ట్ పేరుతో, విహారయాత్రలు పేరుతో, తక్కువ డబ్బు కట్టి కొత్త వాహనాలను ఇస్తామంటూ ఆఫర్లు పేరుతో అమాయకపు ప్రజలకు ఆశ కల్పించి వారి నుంచి అందినకాడికి దోచుకుంటున్నారు. ముఖ్యంగా నాణ్యత లేని వాహనాలను ప్రజలకు అంటగడుతు మంచి వాహనాలంటూ 15000 కట్టు ఉచిత స్కూటీ పట్టు అన్న నినాదంతో మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేస్తున్న ఫేక్ సంస్థ పేరుతో జరుగుతున్న మోసాలు నిత్యం ఎక్కడో ఓ చోట వెలుగుచూస్తునే ఉన్నాయి. తాజాగా సెంట్రల్ గవర్నమెంట్ ఈవి (ఎలక్ట్రానిక్) కాలుష్య రహిత వాహనాలకు రాయితీలు ప్రకటించడంతో అదే వారి ఆయుధంగా మలుచుకుని ప్రజలకు కుచ్చుటోపి పెడుతున్నారు ఈ ముఠా. మల్టీ లెవెల్ మార్కెటింగ్ తో ఎం.ఎల్.ఎమ్ నాణ్యత లేని వాహనాలను ప్రజలకు అంటగడుతున్న ముఠా. అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని వారిని నమ్మబలికి నమ్మించి నట్టేట ముంచుతారు. 12 మందిని చైన్ సిస్టం ద్వారా స్కీం లో చేర్చుకుని ఒక్కరికి వాహనాన్ని ఇస్తూ 11 మందిని మోసం చేస్తారు ఈ కేటుగాళ్లు. 15000 కట్టు ఉచిత స్కూటీ పట్టు అన్న నినాదంతో మధ్యతరగతి కుటుంబాలను టార్గెట్ చేస్తున్న కొన్ని ఫేక్ సంస్థలు ప్రజలను నమ్మబలికి కమిషన్లు గోవా, బ్యాంకాక్ ట్రిప్పుల పేరుతో ఆశావాహులకు గాలం వేస్తున్న సంస్థ. మీరు చేరండి మరో నలుగురిని చేర్చండి చేర్పించిన ప్రతి ఒక్కరికి కమిషన్ల పేరుతో నజరాణాలు ప్రకటిస్తూ ఊరు పేరు లేని వాహనాలను ప్రజలకు అంటగడుతున్న ఎస్ ఎస్ ఈకో మోటార్స్ సంస్థ. సెంట్రల్ గవర్నమెంట్ వెబ్ సైట్ లో ఒక కంపెనీ ఇన్ కార్పొరేట్ చేసి ఏకంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పేరు వాడుతూ కోట్ల రూపాయలు వసూళ్ల కు పాల్పడుతున్నారని కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజలను నిలువను మోసం చేస్తున్న ఇలాంటి స్కీములు పేరుతో మోసం చేస్తున్న బైక్ షో రూమ్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని అమాయక ప్రజలు వీరి మాయలో పడకుండా అవగాహన కల్పించాలని కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588